@vaartanews @mvnewstv
www.mivaartanews.com
TGBIL/25/A0512
AP EDITION
# మన వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
విజయవాడ
శనివారం 5 సెప్టెంబర్ 2026
సంపుటి : 2
సంచిక : 260
పేజీలు : 8 వెల : 5/-

వార్త
విలేకరులు కావలెను
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
96763 94932

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు,
మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

## 'కాలుష్యం కలుపుతున్నారు.. పన్నులు ఎగ్గొడుతున్నారు'



- ఆంధ్రా పేపర్ మిల్స్‌పై పవన్ తీవ్ర ఆగ్రహం
- రాజమండ్రి వద్ద గోదావరి కాలుష్యంలో సగం ఆంధ్రా పేపర్ మిల్స్‌దే
- ఆంధ్రా పేపర్ మిల్స్ పన్నులు చెల్లించి పుష్కరకాలం దాటింది
- ఆంధ్రా పేపర్ మిల్స్ యాజమాన్యం వైఖరిపై పవన్ కల్యాణ్ ఆగ్రహం

**అమరావతి**

రాజమహేంద్రవరం ఆంధ్రా పేపర్ మిల్స్ యాజమాన్యంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పన్నులు ఎగవేయటంతో పాటు గోదావరిలో యథేచ్ఛగా కాలుష్యాన్ని వెదజల్లుతున్నారని మండిపడ్డారు. 2016 తర్వాత కాతేరు గ్రామ పంచాయతీకిగానీ, రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్‌కు గానీ ఒక్క రూపాయి పన్ను కూడా చెల్లించలేదని పవన్ తెలిపారు. రూ. 21.34 కోట్ల వరకు స్థానిక సంస్థలకు పన్నులు బకాయి ఉందని, నోటీసులు ఇచ్చిన ప్రతిసారీ కోర్టులను ఆశ్రయించి కాలయాపన చేస్తున్నారని అసహనం - మిగతా3లో



## జంతర్ మంతర్ నిరసనకారులపై పోలీసుల దాడి బాధాకరం

- సుప్రీంకోర్టు జడ్జి
- జంతర్ మంతర్ ఘటనపై సుప్రీంకోర్టు జడ్జి భుయాన్ స్పందన
- పోలీసుల చర్యలు దిగ్భ్రాంతి కలిగించాయని వ్యాఖ్య
- 'నిరసనకారులు, ప్రదర్శనకారులపై పోలీస్ యువ అధికారులు దాడి చేయడం బాధాకరమైన విషయం

# ఏపీలో లోకల్ బీపీ

- ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న రాజకీయ పార్టీలు
- ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలకు ఇంకా నోటిఫికేషన్ గానీ, షెడ్యూల్ గానీ రాకపోయినా.. రాజకీయ వేడి మాత్రం అప్పుడే రాజుకుంది.
- అక్టోబర్‌లోగా ఎన్నికలు పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం పట్టుదలగా ఉండగా..
- ఎస్ఐఆర్, బీసీ రిజర్వేషన్లు, వార్డుల పునర్విభజన వంటి అంశాలపై వైసీపీ న్యాయపోరాటానికి సిద్ధమవుతోంది.




**అమరావతి**

నోటిఫికేషన్, షెడ్యూల్ ప్రస్తావనే లేదు. ఇంకా ప్రిలిమినరీ స్టేజ్‌లోనే ఉంది ఏపీలో స్థానిక ఎన్నికల అంశం. కాకపోతే, ఒక్కటొక్కటిగా అడ్డంకులైతే తొలగిపోతున్నాయి. అంతలోనే, ఎన్నికలు కావాలా వద్దా అనే బేసిక్ పాయింట్ మీదే లోకల్ పాలిటిక్స్ వేడెక్కిపోతున్నాయి. ఆరునూరైనా అక్టోబర్‌లోగా ఎన్నికలు జరిపించాలి.. లేకుంటే ఢిల్లీ నుంచి వచ్చే వేలకోట్ల ఫండ్స్ నిలిచిపోతాయ్.. అని గల్లీ వార్‌కి సై అంటోంది కూటమి ప్రభుత్వం. సాంకేతిక అడ్డంకుల్ని క్రియేట్ చేసి ఎన్నికల్ని అడ్డుకునే కుట్ర జరుగుతోందని వైసీపీ వైపు వేలెత్తి చూపుతూ, ఆవిధంగా అపోజిషన్‌పై నైతిక దాడి - మిగతా3లో

- జలాశయాల్లో తగినంత నీళ్లు లేవు, పొదుపుగా వాడుకోండి
- తెలుగు రాష్ట్రాలకు కేఆర్ఎంబీ సూచన
- పోతిరెడ్డిపాడు నుంచి నీటి విడుదల నియంత్రించాలన్న కేఆర్ఎంబీ
- రెండు రాష్ట్రాల తాగునీటి అవసరాలను పరిగణలోకి తీసుకోవాలన్న కేఆర్ఎం

## విద్యుత్ ఉత్పత్తి కోసమే నీటిని విడుదల చేయొద్దు




## నేపాల్ వరద బాధితులకు అండగా కేంద్రం



- మృతదేహాల గుర్తింపునకు డీఎన్ఏ పరీక్షల సాయం
- నేపాల్ వరదల్లో గల్లంతైన వారి కోసం భారత్ కీలక నిర్ణయం
- బాధితుల సమీప బంధువులకు ఉచితంగా డీఎన్ఏ ప్రొఫైలింగ్
- కేంద్ర, రాష్ట్ర ఫోరెన్సిక్ ల్యాబ్‌ల సేవలు అందుబాటులోకి
- గుర్తుతెలియని మృతదేహాలతో డీఎన్ఏ సరిపోల్చే అవకాశం



## జీఎస్ఎల్‌వీ-ఎఫ్17 రాకెట్ ప్రయోగం విజయవంతం

- జియోసింక్రోనస్ కక్ష్యలోకి దేశ మొట్టమొదటి ఇమేజింగ్ శాటిలైట్
- ఈవోఎస్-05 ఉపగ్రహాన్ని నింగిలోకి ప్రవేశపెట్టిన జీఎస్ఎల్‌వీ-ఎఫ్17 రాకెట్
- ఈవోఎస్-05ను జియోసింక్రోనస్ కక్ష్యలోకి ప్రవేశపెట్టిన ఇస్రో
- శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం రెండో లాంచ్ ప్యాడ్ నుంచి ప్రయోగం

# పల్లె చెరువులకు కొత్త కళ

- డిప్యూటీ సీఎం పవన్ చొరవ..
- రాష్ట్రంలో రూ. 50 కోట్లతో 105 చెరువుల ఆధునీకరణ
- ఆధునిక హంగులతో ఆహ్లాదకర కేంద్రాలుగా చెరువులు
- వాకింగ్ ట్రాక్‌లు, ఓపెన్ ఎయిర్ జిమ్‌లు, చిల్డ్రన్ పార్కులతో కొత్త రూపు



**అమరావతి**

సాగు నీటి వనరుల సంరక్షణ నుంచి పర్యావరణ పరిరక్షణ వరకు, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివద్ధి నుంచి ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల వరకు సమగ్ర అభివద్ధే ధ్యేయంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక కషి చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల సర్వతోముఖాభివద్ధిపై లక్ష్యంగా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ఉప ముఖ్యమంత్రివర్యుల చొరవకు 'ప్రధాన మంత్రి కషి సించాయీ యోజన' పథకం తోడవడంతో రాష్ట్రవ్యాప్తంగా మంచినీటి చెరువులు, సరస్సుల పునరుజ్జీవనానికి కొత్త ఊపు వచ్చింది. పవన్ - మిగతా3లో



## ఢిల్లీని ముంచెత్తిన కుండపోత వర్షం..

- జలదిగ్బంధంలో ఎయిర్‌పోర్ట్
- దేశ రాజధానిలో భారీ వర్షపాతం నమోదు
- విమాన సేవలకు తీవ్ర అంతరాయం, 400కు పైగా ఫ్లైట్స్ ఆలస్యం
- 9 విమానాలను జైపూర్, లక్నో, అహ్మదాబాద్‌కు దారి మళ్లింపు
- ప్రయాణికులకు హెచ్చరికలు జారీ చేసిన ఇండిగో, ఎయిర్ ఇండియా
- ఢిల్లీకి రెడ్ అలర్ట్ ప్రకటించిన భారత వాతావరణ శాఖ

# నేపాల్ వరద బాధితులకు అండగా కేంద్రం



నేపాల్‌ను అతలాకుతలం చేసిన ఆకస్మిక వరద ఊళ్లకు ఊళ్లను ఊడ్చేసింది. ఈ పెను విపత్తులో భారతీయులు కూడా మరణించారు. ఈ క్రమంలో తమ ఆత్మీయుల జాడ తెలియక దేశంలోని అనేక కుటుంబాలు కన్నీరుమున్నీరవుతున్నాయి. బురద, శిథిలాల నుంచి వెలికితీస్తున్న మృతదేహాలను గుర్తించడం నేపాల్ అధికారులకు పెద్ద సవాల్‌గా మారిన తరుణంలో కేంద్రం? కీలక నిర్ణయం తీసుకుంది. గల్లంతు అయిన వారి ఆచూకీ కోసం, దొరికిన మృతదేహాల గుర్తింపు కోసం సాయం చేయాలని కేంద్ర విదేశాంగ శాఖ నిర్ణయించింది. వరదల్లో చనిపోయిన వారి మృతదేహాలను గుర్తించేందుకు డీఎన్ఏ పరీక్షలు కీలకంగా మారాయి.

దేశంలోని కేంద్ర, రాష్ట్ర స్థాయి ఫోరెన్సిక్ ల్యాబ్‌ల ద్వారా డీఎన్ఏ ప్రొఫైలింగ్ సేవలను ఉచితంగా అందుబాటులోకి తెస్తున్నట్లు ఎంఈఏ పేర్కొంది. నేపాల్‌లో గల్లంతైన వారి బంధువులు అంటే తండ్రి, తల్లి, కుమారుడు, కుమార్తె లేదా తోబుట్టువులు ప్రస్తుతం భారత్?లో నివసిస్తుంటే, వారు ఈ సేవలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపింది. సమీప బంధువుల నుంచి డీఎన్?ఏ నమూనాలను సేకరించి, వాటి ఆధారంగా డీఎన్ఏ ప్రొఫైల్‌ను సిద్ధం చేయాలని వెల్లడించింది. అలా నేపాల్లో గుర్తుతెలియని మృతదేహాలను డీఎన్ఏతో పోల్చడం ద్వారా వారి గుర్తింపు నిర్ధారించే అవకాశం ఉంటుందని స్పష్టం చేసింది.

**ఫోరెన్సిక్ ల్యాబ్‌ల సేవలు**

ఈ డీఎన్ఏ ప్రొఫైలింగ్ కోసం దేశంలోని వివిధ ఫోరెన్సిక్ సంస్థల సేవలను కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీస్ (సీఎఫ్?ఎస్?ఎల్?), స్టేట్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీస్ (ఎస్?ఎఫ్?ఎస్?ఎల్?), నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ (ఎన్?ఎఫ్?ఎస్?యూ) ప్రయోగశాలల్లో ఈ సేవలు పొందవచ్చని విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అలాగే డీఎన్ఏ ప్రొఫైలింగ్ సామర్థ్యం కలిగిన ఎన్?ఏబీఎల్? గుర్తింపు పొందిన ప్రయోగశాలల్లోనూ ఈ పరీక్షలు నిర్వహించవచ్చని తెలిపింది. వరదల్లో గల్లంతైన తమ కుటుంబ సభ్యుల ఆచూకీ కోసం ఎదురుచూస్తున్న వారికి ఈ సదుపాయం ఎంతో ఉపయోగపడనుంది.

**ఆటోసోమల్ ఎస్‌టీఆర్ డీఎన్ఏ ప్రొఫైలింగ్**

నేపాల్ పోలీసుల సూచనల మేరకు, అక్కడ అమలులో ఉన్న నిబంధనలకు అనుగుణంగా 'ఆటోసోమల్ ఎస్‌టీఆర్ డీఎన్ఏ ప్రొఫైలింగ్' విధానాన్ని ఇక్కడ అనుసరిస్తున్నారు. దీని ద్వారా తీసిన ప్రొఫైల్స్ అత్యంత కచ్చితమైన ఫలితాలను ఇస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఈ మొత్తం ప్రక్రియను సులువు చేయడానికి, ఏవైనా సందేహాలుంటే నివృత్తి చేయడానికి నేపాల్ ప్రభుత్వం ప్రత్యేకంగా ०977 9841 6160 95 హెల్ప్‌లైన్ నంబర్‌ను అందుబాటులో ఉంచింది.

భారత్‌లోని ల్యాబ్‌లలో రూపొందించిన డీఎన్ఏ ప్రొఫైల్స్‌ను, నేపాల్ అధికారులు కోరిన విధంగా ౹ఖుషిసఅంఏఅవజూఖుశ్రీజూశ్రీఅషెవ.స్త్రశిజ.అజూ ఈమెయిల్ ఐడీకి పంపాల్సి ఉంటుంది. అక్కడ లభ్యమైన మృతదేహాల డీఎన్ఏ నమూనాలతో వీటిని సరిపోల్చి చూస్తారు. అలాగే, నేపాల్?లోని భారత రాయబార కార్యాలయం ఈ మొత్తం ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తుంది. డీఎన్ఏ ప్రొఫైల్ కాపీని ఈమెయిల్‌కు కూడా పంపాలని ఎంఈఏ స్పష్టం చేసింది.

**1,259కు చేరిన మృతుల సంఖ్య**

ఇదిలా ఉండగా నేపాల్‌లో గత వారం సంభవించిన ఆకస్మిక వరదల కారణంగా మృతుల సంఖ్య భారీగా పెరిగింది. ప్రభావిత ప్రాంతాల నుంచి సహాయక బృందాలు మరిన్ని మృతదేహాలను వెలికితీస్తుండటంతో, మృతుల సంఖ్య కనీసం 1,259కు చేరినట్లు నేపాల్ అధికారులు తెలిపారు. అత్యవసర సహాయక బృందాలు ఇప్పటివరకు 12 వేల మందికిపైగా ప్రజలను రక్షించినట్లు సమాచారం. అయినప్పటికీ గాలింపు, సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. సుమారు 5 వేల మంది ఆచూకీ ఇప్పటికీ తెలియలేదు.

# జీఎస్ఎల్‌వీ-ఎఫ్17 రాకెట్ ప్రయోగం విజయవంతం



భారత అంతరిక్ష పరిశోధన సంస్థ–ఇస్రో అద్భుత విజయాన్ని నమోదు చేసింది. శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి ఇస్రో ప్రయోగించిన జీఎస్ఎల్‌వీ-ఎఫ్17 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. దేశంలోనే తొలిసారి జియో-ఆర్బిట్ కోసం ఉద్దేశించిన అత్యాధునిక ఎర్త్ అబ్జర్వేషన్ ఉపగ్రహం ఈవోఎస్-05ను కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. వ్యవసాయం, విపత్తు నిర్వహణ వంటి రంగాల్లో రియల్ టైమ్ ఇమేజరీ అందించడంలో ఈ ఉపగ్రహం ఎంతో కీలకం కానుంది.

రెండో లాంచ్ ప్యాడ్ నుంచి వేకువజామున 2గంటల 55నిమిషాలకు జీఎస్ఎల్‌వీ-ఎఫ్17 రాకెట్ అత్యాధునిక భూ పరిశీలన ఉపగ్రహం ఈవోఎస్-05ను నింగిలోకి మోసుకెళ్లింది. సబ్-జియోసింక్రనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టింది. సుమారు 8నెలల విరామం తర్వాత ఇస్రో ఈ మిషన్‌ను చేపట్టింది. జీఎస్ఎల్‌వీ సిరీస్‌లో ఇది 19వ రాకెట్ ప్రయోగం. 2,268 కిలోల బరువు ఉన్న ఈవోఎస్-05 ఉపగ్రహం సరిహద్దు ప్రాంతాలను వేగంగా, స్పష్టంగా కెమెరాలతో పరిశీలించనుంది. తుపానులు వరదలు, భూకంపాలను నిమిషాల వ్యవధిలోనే గుర్తించనుంది. ప్రకృతి విపత్తులపై ముందస్తు హెచ్చరికలను జారీ చేయనుంది. పంటల ఆరోగ్యం, భూ వినియోగంలో మార్పులను పరిశీలించనుంది. దేశ రక్షణరంగంలో ఈ ఉపగ్రహం కీలకం కానుంది. సరిహద్దుల సమాచారాన్ని రియల్ టైమ్‌లో సేకరించనుంది.

వరుసగా ఎదురైన వైఫల్యాల తర్వాత ఇస్రో సాధించిన ఈ విజయం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. ఇప్పటివరకు చేపట్టిన 18 ప్రయోగాల్లో ఈ రాకెట్ 6సార్లు పూర్తిస్థాయి విజయాన్ని నమోదుచేయలేకపోయింది. 2021లో మిషన్ ప్రయోగం 307సెకన్ల తర్వాత క్రయోజెనిక్ అప్పర్ స్టేజ్‌లో తలెత్తిన సాంకేతిక లోపంతో విఫలమైంది. దానికి ప్రత్యామ్నాయంగా ఈ మిషన్‌ను విజయవంతంగా చేపట్టారు. అంతకుముందు ఈ ఏడాది జనవరి 12న 16ఉపగ్రహాలతో ప్రయోగించిన౹ూాం-జ62 రాకెట్ కీలకమైన మూడోదశలో తలెత్తిన లోపం కారణంగా నిర్దేశిత కక్ష్యలోకి చేరలేకపోయింది. 2025 మే నెలలో చేసిన౹ూాం-జ 61 ప్రయోగం కూడా మోటార్ కేస్‌లో ప్రెజర్ సమస్యల వల్ల సక్సెస్ కాలేదు. ఈ నేపథ్యంలో ఇస్రో సుదీర్ఘ విరామం తర్వాత ⊦ూాం-ీ17 రాకెట్ ప్రయోగం విజయవంతం చేసింది.

**తొలి మానవరహిత మిషన్‌ను ఈ ఆర్థిక సంవత్సరంలోనే**

మరోవైపు ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ ప్రాజెక్టులో భాగంగా తొలి మానవరహిత మిషన్‌ను ఈ ఆర్థిక సంవత్సరంలోనే ప్రయోగించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ వెల్లడించారు. దీనికోసం వివిధ పరిశ్రమలు, ఇతర సంస్థలతో కలిసి ఇస్రో బృందం అత్యంత ప్రణాళికాబద్ధంగా, ముమ్మరంగా పనిచేస్తోందని తెలిపారు. ఈఓఎస్-05 ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టాక ఇస్రో ఛైర్మన్ శాస్త్రవేత్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఈఓఎస్-05 ప్రయోగం ద్వారా ఇస్రో తొలి విజయాన్ని నమోదు చేసిందని పేర్కొన్న ఆయన, కష్టానికి దక్కే ప్రతిఫలం మరింత కష్టపడటమేనని ఉద్ఘాటించారు. దేశ బహుళ అవసరాల నిమిత్తం భూమిని నిశితంగా పరిశీలించేందుకు 36,000 కి.మీ.లు జియో సింక్రనస్ ప్లాట్‌ఫారమ్‌లో ఉంచుతున్న మొట్టమొదటి ఉపగ్రహం ఇదే కావడం విశేషమని అన్నారు.

"ఈ ఏడాది మేం మరో 6ప్రయోగాలను లక్ష్యంగా పెట్టుకున్నాం. అలాగే ఎన్‌వీఎస్-03 నావిగేషన్ ఉపగ్రహ ప్రయోగాన్ని కూడా చేపట్టాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. దీనితోపాటు ఇదే క్యాలెండర్ సంవత్సరంలో గగన్‌యాన్ మానవరహిత వాహకనౌక ప్రయోగాన్ని పూర్తి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. ప్రధానమంత్రి మార్గదర్శకత్వంలో ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తంగా 6ప్రయోగాలను లక్ష్యంగా పెట్టుకున్నాం."

**ఇస్రో శాస్త్రవేత్తలకు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ అభినందనలు**

జీఎస్ఎల్‌వీ-ఎఫ్17 రాకెట్ ద్వారా ఈఓఎస్-05 ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించడంపై కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ 'ఎక్స్' వేదికగా ఇస్రో బృందానికి అభినందనలు తెలిపారు. 'అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన మరో అతిపెద్ద పేలోడ్ ఇది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో భారతదేశ అంతరిక్ష సామర్థ్యాలు సరికొత్త శిఖరాలకు చేరుకుంటున్నాయి. ప్రపంచ అంతరిక్ష శక్తిగా మన దేశం బలపడుతోంది' అని ఎక్స్‌లో రాసుకొచ్చారు.

# ఇండిగో విమానానికి తప్పిన పెను ప్రమాదం

శ్రీనగర్ విమానాశ్రయంలో ఒక ఇండిగో విమానానికి పెను ప్రమాదం తప్పింది. ఆరో నంబరు బే పై విమానాన్ని పార్కింగ్ చేస్తుండగా అది ప్రమాదవశాత్తూ ఒక సాంకేతిక స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అదృష్టవశాత్తూ విమానంలోని ప్రయాణికులకు, సిబ్బందికి ఎలాంటి గాయాలు కాలేదు. అయితే విమానం ముందు భాగం దెబ్బతిన్నట్లు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (౹ూా×) తెలిపింది. ఆ విమానం ఈ ఉదయం ముంబయి నుంచి శ్రీనగర్‌కు ప్రయాణించినట్లు పేర్కొంది. ఈ ఘటన తర్వాత విమానం మాన్యువల్ మెట్లపై నుంచి ప్రయాణికులను విమానాశ్రయ సిబ్బంది సురక్షితంగా కిందకు దించారు. అనంతరం విమానాశ్రయంలో విమాన రాకపోకలను అనుమతించారు. ఈ ఘటనపై ఇంకా విచారణ జరుగుతోందని, ప్రమాద కారణాలను విశ్లేషిస్తున్నట్లు ఏఏఐ వెల్లడించింది. "2026 సెప్టెంబర్ 4న నవీ ముంబయి నుంచి శ్రీనగర్‌కు వెళ్తున్న ఇండిగో విమానం 6ఇ 225 శ్రీనగర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ అయిన తర్వాత పార్కింగ్ సమయంలో ఒక స్తంభాన్ని ఢీకొట్టింది. ఇందులో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. ప్రయాణికులు, సిబ్బంది అందరూ సురక్షితంగా విమానం నుంచి దిగిపోయారు. నిర్దేశిత నిబంధనల ప్రకారం సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందించాం. ఈ విషయంపై దర్యాప్తు చేపట్టాం. అవసరమైన మరమ్మతుల కోసం విమానాన్ని నిలిపివేశాం. అవసరమైన అనుమతులు పొందిన తర్వాత కార్యకలాపాలను తిరిగి ప్రారంభిస్తాం." అని ప్రతినిధి తెలిపారు. షెడ్యూల్ ప్రకారమే విమానాల రాకపోకలు కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రయాణీకులం దరికీ సురక్షితమైన, భద్రమైన, సమర్థవంతమైన కార్యకలాపాలను అందించడానికి శ్రీనగర్ విమానాశ్రయం కట్టుబడి ఉందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అంతకుముందు మంగళవారం గాల్లో ఉన్న సమయంలో ఇండిగో విమానం ఇంజిన్‌లో సమస్య తలెత్తింది. ఫలితంగా గోవా నుంచి ఢిల్లీ బయలుదేరిన విమానాన్ని అత్యవసర ల్యాండింగ్ చేశారు. ఆ సమయంలో విమానంలో 220 మంది ప్రయాణికులు ఉన్నారు. ఉదయం 9:16 గంటలకు ఇండిగో విమానం గోవా నుంచి ఢిల్లీ వెళు_న్న సమయంలో ఓ ఇంజిన్‌లో సమస్య తలెత్తినట్లు గుర్తించిన పైలట్లు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (౹ూజ)కు సమాచారం ఇచ్చారు. దీంతో గోవా ఎయిర్‌పోర్టులో అధికారులు అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. విమానాన్ని వెనక్కి మళ్లించిన పైలట్లు విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ చేశారు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం మరో విమానంలో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చారు.

ఇదిలా ఉండగా, ఆగస్టు 31న సౌదీ అరేబియాలోని దమామ్ నుంచి ఢిల్లీకి వస్తున్న ఎయిర్?ఇండియా విమానం అహ్మదాబాద్‌లో అత్యవసరంగా దిగింది. విమానంలో బాంబు ఉందంటూ రాసి ఉన్న ఓ టిష్యూ పేపర్‌ను విమాన సిబ్బంది గుర్తించారు. దీంతో అప్రమత్తమైన పైలట్లు విమానాన్ని అహ్మదాబాద్‌కు మళ్లించారు. ఆ సమయంలో విమానంలో 32 మంది ఉన్నారు. భద్రతా సంస్థలు విమానాన్ని తనిఖీ చేశాయని, అనుమానాస్పదంగా ఏమీ కనిపించలేదని పోలీసులు తెలిపారు. తాజాగా దీనిపై ఎయిర్‌ఇండియా ఎక్స్?ప్రెస్? గురువారం ప్రకటన విడుదల చేసింది. విమానానికి సంబంధించిన భద్రతాపరమైన సంఘటనపై చట్ట అమలు సంస్థలు దర్యాప్తు చేస్తున్నాయని తెలిపింది. ఈ దర్యాప్తులో సంబంధిత సంస్థలకు తాము పూర్తి సహకారం అందిస్తున్నామని చెప్పింది. ప్రయాణికులు, సిబ్బంది, కార్యకలాపాల భద్రతకు భంగం కలిగించే అవకాశం ఉన్న ఎలాంటి ప్రవర్తననైనా ఖండిస్తున్నామని పేర్కొంది. "మేము చేసిన ఫిర్యాదు మేరకు 2026 ఆగస్టు 31న దమ్మామ్ నుంచి ఢిల్లీకి వెళ్తున్న మా విమానానికి సంబంధించిన భద్రతా పరమైన ఘటనపై భద్రతా సంస్థలు దర్యాప్తు చేస్తున్నారు.

## ఢిల్లీని ముంచెత్తిన కుండపోత వర్షం..



దేశ రాజధాని ఢిల్లీని శుక్రవారం భారీ వర్షం ముంచెత్తింది. ఈ కుండపోత వర్షం కారణంగా ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం జలమయమైంది. దీంతో విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పందలాది విమానాలు ఆలస్యంగా నడుస్తుండగా, పలు విమానాలను ఇతర నగరాలకు దారి మళ్లించారు. వివరాల్లోకి వెళితే, శుక్రవారం మధ్యాహ్నం నుంచి ఢిల్లీలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో ఎయిర్‌పోర్ట్ ప్రాంగణంలోని పలు ప్రాంతాలు నీటితో నిండిపోయాయి. ఈ ప్రభావంతో మధ్యాహ్నం 3:30 నుంచి 4:30 గంటల మధ్యలో దాదాపు తొమ్మిది విమానాలను దారి మళ్లించారు. వీటిలో నాలుగు విమానాలను జైపూర్‌కు, మరో నాలుగు లక్నోకు, ఒకటి అహ్మదాబాద్‌కు మళ్లించినట్లు అధికారులు తెలిపారు. ఫ్లైట్‌రాడార్24 డేటా ప్రకారం, 400కు పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. దేశంలోనే అత్యంత రద్దీగా ఉండే ఈ విమానాశ్రయంలో రోజుకు 1,300కు పైగా విమానాల రాకపోకలు సాగిస్తుంటాయి. ప్రతికూల వాతావరణం కారణంగా ఢిల్లీ విమాన సర్వీసులపై ప్రభావం పడిందని ఇండిగో, ఎయిర్ ఇండియా సంస్థలు వేర్వేరుగా ప్రకటించాయి. ప్రయాణికులు ఎయిర్‌పోర్టుకు బయలుదేరే ముందు తమ ఫ్లైట్ స్టేటస్‌ను తప్పనిసరిగా చెక్ చేసుకోవాలని సూచించాయి. రోడ్లపై నెమ్మదిగా ప్రయాణం సాగుతున్నందున, ప్రయాణానికి అదనపు సమయం కేటాయించుకోవాలని ఇండిగో కోరింది. ఎయిర్‌పోర్ట్‌లో కార్యకలాపాలపై ప్రభావం పడిందని, తాజా సమాచారం కోసం ప్రయాణికులు సంబంధిత విమానయాన సంస్థలను సంప్రదించాలని ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ యాజమాన్యం విజ్ఞప్తి (జీఎంఆర్) చేసింది. నీటిని తొలగించడానికి తమ సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపింది. మరోవైపు, భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఢిల్లీకి 'రెడ్ అలర్ట్' జారీ చేసింది. సాయంత్రం వరకు ఉరుములు, మెరుపులతో కూడిన తీవ్ర వర్షపాతం నమోదవుతుందని హెచ్చరించింది. ఈ ఆకస్మిక పరిణామంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## జంతర్ మంతర్ నిరసనకారులపై పోలీసుల దాడి బాధాకరం

కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఇటీవల ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల నిరసనపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. విద్యార్థులు, నిరసనకారులపై పోలీసులు దాడి చేయడం బాధాకరం అని, ఈ ఘటన ఆయనకు తీవ్ర ఆందోళన కలిగించిందని అన్నారు. ఢిల్లీ వైస్రాయ్ హాల్‌లో మాజీ కార్యదర్శి యశోవర్ధన్ ఆజాద్ రచించిన 'పోలీసింగ్ ది రిపబ్లిక్' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న జస్టిస్ భుయాన్ ఈ వ్యాఖ్యలు చేశారు.

'నిరసనకారులు, ప్రదర్శనకారులపై పోలీస్ యువ అధికారులు దాడి చేయడం బాధాకరమైన విషయం. అది మనందరినీ దిగ్భ్రాంతికి గురి చేస్తుంది' అని భుయాన్ అన్నారు. కాగా, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపీ పి. చిదంబరం, మహారాష్ట్ర మాజీ డీజీపీ డి. శివానందన్ తదితరులు పాల్గొన్నారు.

**ఇన్‌ఫ్లుయెన్సర్ అరెస్ట్**

మరోవైపు, ఇదే నిరసనల సమయంలో ఓ విద్యార్థిని తండ్రిపై దాడికి పాల్పడినట్లు ప్రకటించుకున్న ఇన్‌ఫ్లుయెన్సర్ స్వతంత్ర భరద్వాజ్‌ను ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని బులందర్‌షాలో అతడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిపై హత్యాయత్నం, గాజ, గా అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు తెలిసింది. అంతకుముందు భరద్వాజ్‌పై చర్యలు తీసుకోవాలంటూ కాక్రోచ్ జనతా పార్టీ ప్రతినిధులు నిరసనకు దిగారు. పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్ బయట కూర్చొని ఢిల్లీ పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ నిరసనలో జఖీం కన్వీనర్లు సౌరవ్ దాస్, అశుతోష్ రంకా, ఆజాద్ సమాజ్ పార్టీ చీఫ్, ఎంపీ చంద్రశేఖర్ ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

జులై 20న జంతర్ మంతర్ వద్ద సీజేపీ నిరసన చేపట్టగా విద్యార్థిని నిషు ఆజాద్ తండ్రి సంజయ్ కుమార్‌పై దుండగులు దాడి చేశారు. ఈ ఘటనలో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. సంజయ్ కుమార్ పై తానే దాడి చేసి తల పగలగొట్టినట్టు ఇన్ ఫ్లుయెన్సర్ భరద్వాజ్ ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. పలువురు రాజకీయ నాయకులతో తనకు సంబంధాలున్నందునే తాను జైలుకు వెళ్లకుండా బయట ఉన్నట్టు చెప్పుకొచ్చారు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కాగా ఇన్ ఫ్లుయెన్సర్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని సీజేపీ ప్రతినిధులు నిరసనకు దిగారు.

## 'నేరస్థులు బహిరంగంగా ఎలా తిరుగుతున్నారు?'

ఒక వీడియో, దానిపై మొదలైన వివాదం, ఆ తర్వాత ఆరోపణలు- ప్రత్యారోపణలు ఇప్పుడు అదే వ్యవహారం పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళనకు దారితీసింది. ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జరిగిన నిరసనలో కార్యకర్త నిషు ఆజాద్ తండ్రి సంజయ్‌పై దాడి జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో స్వతంత్ర భరద్వాజ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ కాక్రోచ్ జనతా పార్టీ నేతలు పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకోవడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. నిషు ఆజాద్‌కు, ఆమె తండ్రి సంజయ్‌కు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ జఖీం ప్రతినిధులు పోలీసులను కలిశారు. పార్టీ అధికార ప్రతినిధులు సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకా పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన చేపట్టారు. పరిస్థితి తీవ్రత దృష్ట్యా పోలీసులు భారీగా మోహరించారు. ఈ ఘటనకు సంబంధించి కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జఖీం నేతలు డిమాండ్ చేశారు.

**'నేరస్థులు బహిరంగంగా ఎలా తిరుగుతున్నారు?'**

పోలీస్ స్టేషన్ వద్ద మాట్లాడిన ఆశుతోష్ రంకా, జంతర్‌మంతర్ వద్ద జరిగిన ఘటనలో సంజయ్‌పై దాడి జరిగిందని ఆరోపించారు. న్యాయం కోసం చాలా కాలంగా ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఇప్పుడు నేరానికి సంబంధించిన విషయాలను బహిరంగంగా చెబుతున్న పరిస్థితి వచ్చిందని విమర్శించారు. సంజయ్‌పై దాడి ఘటనలో హత్యాయత్నం కేసు నమోదు చేయాలని పోలీసులను డిమాండ్ చేశారు. సౌరవ్ దాస్ కూడా ఢిల్లీ పోలీసుల తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. నేరస్థులు ఢిల్లీలో బహిరంగంగా ఎందుకు తిరుగుతున్నారంటూ ప్రశ్నించారు. జఖీం నిరసన సందర్భంగా కొంతమందిపై దాడి చేశామని కొందరు బహిరంగంగానే చెబుతున్నారని ఆరోపించారు. అమ్మాయిలను కూడా బెదిరిస్తున్నారని అన్నారు. ఈ వ్యవహారంలో పోలీసులు సమాధానం చెప్పాల్సి ఉంటుందని, తాము వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. ఈ ఆందోళనకు ఆజాద్ సమాజ్ పార్టీ (కాన్షీరామ్) ఎంపీ చంద్రశేఖర్ ఆజాద్ కూడా మద్దతు తెలిపారు.

**వైరల్ వీడియోతో మొదలైన వివాదం**

మొత్తం వ్యవహారానికి కారణం ఓ వైరల్ పాడ్‌కాస్ట్ వీడియో. జంతర్‌మంతర్‌లో జరిగిన ఘటన గురించి స్వతంత్ర భారద్వాజ్ మాట్లాడినట్లు చెబుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. సంజయ్‌పై దాడి చేసినప్పటికీ రాజకీయ పలుకుబడితో జైలుకు వెళ్లలేదన్న భావన కలిగించే వ్యాఖ్యలు అందులో ఉన్నాయని జఖీం నేతలు ఆరోపిస్తున్నారు. వీడియో వైరల్ కావడంతో వివాదం మరింత ముదిరింది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సహా పలువురు ప్రతిపక్ష నేతలు ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ నిషు ఆజాద్‌కు మద్దతుగా నిలిచారు. ఢిల్లీ పోలీసుల తీరుపై కూడా ప్రశ్నలు సంధించారు. అయితే వైరల్ వీడియోపై స్వతంత్ర భారద్వాజ్ మరో విధంగా స్పందించారు. తాను సంజయ్‌పై దాడి చేయలేదని, ఆ సమయంలో ఆత్మరక్షణ కోసం మాత్రమే చర్య తీసుకున్నానని వివరణ ఇచ్చారు. తనను 10 నుంచి 15 మంది చుట్టుముట్టారని, అక్కడి నుంచి బయటపడేందుకు ఆత్మరక్షణకు పాల్పడినట్లు చెప్పారు. తాను అలా చేయకపోతే మూక దాడికి గురయ్యే పరిస్థితి ఉండేదని పేర్కొన్నారు.

# విద్యుత్ ఉత్పత్తి కోసమే నీటిని విడుదల చేయొద్దు




తెలుగురాష్ట్రాలకు కేఆర్ఎంబీ కీలక సూచనలు చేసింది. విద్యుత్ ఉత్పత్తి కోసమే నీటిని ప్రాజెక్టుల నుంచి దిగువకు విడుదల చేయొద్దని పేర్కొంది. పోతిరెడ్డిపాడు నుంచి నీటి విడుదలను నియంత్రించాలంది. రెండు రాష్ట్రాల(ఏపీ, తెలంగాణ) నీటి అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని, ఉమ్మడి జలాశయాల్లో నీరు తక్కువగా ఉన్నందువల్ల పొదుపుగా వాడుకోవాలని సూచన చేసింది. కష్టకాలంలో తాగునీటికే ప్రాధాన్యం ఇవ్వాలని విభజన చట్టం నిర్దేశిస్తోందని కేఆర్ఎంబీ స్పష్టం చేసింది.

కృష్ణా జలాల అంశంపై ప్రతిష్టంభన వీడలేదు. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశంలో ఏకాభిప్రాయం కుదరకపోవడంతో పూర్తి స్థాయి బోర్డు సమావేశంలో తేల్చాలని నిర్ణయించారు. రెండు రాష్ట్రాల తాగునీటి అవసరాలు, శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాల్లోని నీటి నిల్వలపై చర్చించేందుకు హైదరాబాద్ జలసౌధలో జరిగిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోయారు.

**కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేసిన ఏపీ :**
శ్రీశైలం నుంచి తెలంగాణ విద్యుదుత్పత్తిపై కృష్ణా బోర్డుకు ఆంధ్రప్రదేశ్ ఫిర్యాదు చేసింది. విద్యుదుత్పత్తికి వాడటం వల్ల నిల్వలు వేగంగా తగ్గుతున్నాయని ఫిర్యాదులో పేర్కొంది. దీనిపై కేఆర్ఎంబీ స్పందించి తెలంగాణ నీటిపారుదలశాఖ ముఖ్య కార్యదర్శికి కృష్ణా బోర్డు లేఖ రాసింది. విభజన చట్టంలోని నిబంధనలు ప్రస్తావించింది. విద్యుత్ అవసరాలతో పోలిస్తే సాగునీటికే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించింది. సాగునీటి అవసరాల కంటే తాగునీటికే ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపింది. విభజన చట్టం నిబంధనలను గౌరవించి, అమలుచేయాలంది. ముఖ్యంగా తాగునీటి అవసరాలు కాపాడాలని తెలంగాణను కోరింది. తాగునీటి అవసరాలు రక్షించాలని ఇప్పటికే పలుసార్లు చెప్పామని లేఖలో పేర్కొంది.

**మరోసారి భిన్నాభిప్రాయాలు :**
కేఆర్ఎంబీ సభ్య కార్యదర్శి సతీశ్ కాంబోజు అధ్యక్షతన జరిగిన సమావేశానికి తెలంగాణ ఇంజినీర్ ఇన్ చీఫ్ రమేశ్ బాబు, ఆంధ్రప్రదేశ్ ఈఎన్సీ నరసింహమూర్తితో పాటు రెండు రాష్ట్రాలకు చెందిన ఇంజినీర్లు హాజరయ్యారు. ప్రస్తుత నీటి లభ్యత, తాగునీటి అవసరాలు, శ్రీశైలం--నాగార్జునసాగర్ జలాశయాల పరిస్థితి, నీటి విడుదలపై సమావేశంలో చర్చ జరిగింది. కృష్ణా జలాల పంపిణీపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య మరోసారి భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.


**వాడీవేడిగా కేఆర్ఎంబీ సమావేశం :**
రెండు రాష్ట్రాలు తమ వాదనలు బలంగా వినిపించడంతో సమావేశాలు వాడివేడిగా సాగింది. పోతిరెడ్డిపాడు, వెలిగొండ సహా ఇతర మార్గాల ద్వారా ఎక్కువ నీటిని తరలించుకుంటున్నారని తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేసింది. శ్రీశైలం వద్ద తెలంగాణ జలవిద్యుత్ ఉత్పత్తి చేసి దిగువకు నీటిని వాడుకుంటున్నారని ఏపీ అభ్యంతరం వ్యక్తం చేసింది. నీటి వాటా విషయంలో ఇరు రాష్ట్రాలు తమ తమ వాదనలకే కట్టుబడటంతో ఏకాభిప్రాయం కుదరలేదు. దీంతో ఈ అంశాలను సెప్టెంబర్ నాలుగో వారంలో నిర్వహించే బోర్డు పూర్తి స్థాయి సమావేశంలో విస్తృతంగా చర్చించి నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించారు.

**పాత నిష్పత్తి సరికాదని వాదన :**
ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి అవసరాల కోసం కృష్ణా జలాలను 50:50 నిష్పత్తిలో పంచాలని తెలంగాణ కోరింది. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నందున తాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ ఈఎన్సీ రమేశ్ బాబు పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో పాత 66:34 నిష్పత్తిని అమలు చేయడం సరికాదని తెలంగాణ వాదించింది. రాష్ట్ర అవసరాల దృష్ట్యా తెలంగాణకు మొత్తం 200 టీఎంసీల నీరు అవసరమని, అందుకు అనుగుణంగా నీటి కేటాయింపులు చేయాలని కోరినట్లు రమేశ్ బాబు తెలిపారు. 66:34 నిష్పత్తిని గత మూడేళ్లుగా తెలంగాణ అంగీకరించడం లేదు. పోతిరెడ్డిపాడు నుంచి నిబంధనలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ నీటిని తరలిస్తోంది, ప్రస్తుతం వెలిగొండ నుంచి కూడా నీటిని తీసుకుంటోంది. ఈ అంశాలన్నింటినీ సెప్టెంబర్ నాలుగో వారంలో జరిగే కేఆర్ఎంబీ పూర్తి స్థాయి సమావేశంలో సమగ్రంగా చర్చిస్తాం
- రమేశ్ బాబు, తెలంగాణ ఇంజినీర్ ఇన్ చీఫ్

**ఆ ప్రతిపాదన సహేతుకంగా లేదు :**
త్రిసభ్య కమిటీ సమావేశంలో ఏకాభిప్రాయం రాలేదని ఏపీ ఈఎన్సీ నరసింహమూర్తి తెలిపారు. 66:34 నిష్పత్తి ప్రకారం తెలంగాణ, ఏపీకి నీటి విడుదలకు ఉత్తర్వులు ఇవ్వాలని తాము కోరినట్లు చెప్పారు. వచ్చే ఆగస్టు వరకు తమ రాష్ట్ర తాగునీటి అవసరాల కోసం 104 టీఎంసీల నీరు అవసరమని కోరినట్లు వెల్లడించారు.

తెలంగాణ 200 టీఎంసీల నీటిని కోరింది, ఆ ప్రతిపాదన సహేతుకంగా లేదు. తెలంగాణకు అవసరం లేకున్నా శ్రీశైలం వద్ద విద్యుత్ ఉత్పత్తి చేస్తోంది. పోతిరెడ్డిపాడు, వెలిగొండ ద్వారా తీసుకుంటున్న నీరు మా రాష్ట్ర వాటా నుంచే తీసుకుంటున్నాం, ఎవరి వాటాను అడగడం లేదు - నరసింహమూర్తి, ఏపీ ఇంజినీర్ ఇన్ చీఫ్

# శ్రీవారి భక్తులను మోసగిస్తున్న 249 వెబ్ సైట్లు



**తిరుమల :** కిలీ వెబ్‌సైట్ల గురించి తిరుమల శ్రీవారి భక్తులను టీటీడీ మరోసారి అప్రమత్తం చేసింది. గదుల కేటాయింపు పేరుతో ఆకర్షణీయమైన ప్రకటనలు ఇస్తూ.. పోస్టర్లు, తప్పుడు హామీలతో భక్తులను మోసం చేస్తున్న 249 నకిలీ వెబ్‌సైట్‌లను ఈ సంవత్సరం ఇప్పటివరకు గుర్తించినట్లు టీటీడీ తెలిపింది. ఆ ఫేక్ వెబ్‌సైట్లను తొలగించామని.. రెండు క్రిమినల్ కేసులు కూడా నమోదు చేసినట్లు తెలిపింది. ఆన్‌లైన్‌లో టీటీడీ పేరుతో కనిపించే నకిలీ వెబ్‌సైట్‌లు, లింక్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని భక్తులను హెచ్చరించింది. శ్రీవారి దర్శనం, వసతి, సేవలు, టోకెన్ల విషయాల్లో దళారులను నమ్మి మోసపోవద్దని.. తిరుమలకు సంబంధించిన అన్ని సేవలు, నిబంధనలు, మార్గదర్శకాలపై అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది.దర్శనం, గదుల కేటాయింపు అంటూ మోసాలకు పాల్పడుతున్న దళారులపై ఈ ఏడాది ఇప్పటివరకు 30 క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు టీటీడీ వెల్లడించింది. ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన 43 మంది టీటీడీ ఉద్యోగులపైనా క్రమశిక్షణ చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. తిరుమలకు వచ్చే భక్తులు తమ సూచనలు, నిబంధనలు పాటిస్తూ.. భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో స్వామివారిని దర్శించుకోవాలని సూచించింది.ఇక తిరుమలకు వచ్చే వెంకన్న భక్తులు తమ వెంట తీసుకువచ్చే వస్తువులపైనా టీటీడీ కీలక సూచనలు చేసింది. తిరుమలకు వచ్చే వాహనాల్లో నిషేధిత వస్తువులను తరలించకుండా అలిపిరి, శ్రీవారిమెట్టు వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు టీటీడీ తెలిపింది. నిషేధిత వస్తువులను గుర్తిస్తే.. అలిపిరి టోల్‌గేట్ స్కానింగ్ కేంద్రం వద్దనే సీజ్ చేస్తున్నట్లు తెలిపింది. ఈ సంవత్సరం ఇప్పటివరకు అలిపిరి వద్ద 261 డ్రోన్లు, 105 మెటా స్మార్ట్ గ్లాసెస్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు టీటీడీ వెల్లడించింది. తిరుమల క్షేత్రంలో భద్రత, గోప్యతను దృష్టిలో పెట్టుకుని శ్రీవారి భక్తులు.. డ్రోన్లు, స్మార్ట్ గ్లాసెస్ వంటి రికార్డింగ్ పరికరాలను తమ వెంట తీసుకురావద్దని విజ్ఞప్తి చేసింది.తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య ఇటీవలి కాలంలో పెరుగుతోందన్న టీటీడీ.. పరిమితికి మించి వస్తున్నప్పటికీ, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని వివరించింది. వైకుంఠ ఏకాదశి, రథసప్తమి, బ్రహ్మోత్సవాలు వంటి సమయాల్లో భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేలా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించింది. నిర్దేశిత సమయానికే భక్తులకు శ్రీవారి దర్శనం కల్పించేలా అన్ని విభాగాలు సమిష్టిగా, ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నాయని తిరుమల తిరుపతి దేవస్థానం పేర్కొంది.

భారీగా పెరిగిన లడ్డూల విక్రయం

తిరుమల శ్రీవారిని దర్శించుకోవడానికి నిత్యం వేలాదిమంది భక్తులు తరలివస్తుంటారు. గత ఆరు నెలలుగా కొండపై భక్తుల రద్దీ పెరిగింది.. ముఖ్యంగా వీకెండ్, సెలవు రోజుల్లో భక్తుల రద్దీ ఎక్కువా కనిపిస్తోంది. టీటీడీ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తోంది. తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తులు భారీగా తరలి వస్తుండటంతో స్వామివారి హుండీకి భారీగా ఆదాయం సమకూరుతోంది. గత రెండు, మూడు నెలలుగా వెంకన్నకు కాసుల వర్షం కురిసింది. తాజాగా ఆగస్టు నెలలోనూ స్వామివారికి భారీగా ఆదాయం వచ్చింది.తిరుమల శ్రీవారిని ఆగస్టు నెలలో 24,56,017 మంది భక్తులు దర్శించుకున్నారు. భక్తులు వేంకటేశ్వరస్వామివారికి రూ.137.44 కోట్లు కానుకల రూపంలో సమర్పించారు. అలాగే1.30 కోట్ల లడ్డూలను విక్రయించారు. 10.50 లక్షల మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. ఆగస్టు నెలలో ఏకంగా మూడుసార్లు హుండీ ఆదాయం రూ.5 కోట్లు దాటింది. ఆగస్టు 18న అత్యధికంగా 6.12 కోట్ల ఆదాయం సమకూరింది. ఆగస్టు 16న అత్యధికంగా 97,014 మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా.. ఆగస్టు 15న అత్యధికంగా 53,090 మంది తలనీలాలు సమర్పించారు. ఆగస్టు 19 నుంచి 28 మధ్య రద్దీ తీవ్రంగా ఎక్కువగా ఉంది.. ఆ సమయంలో దర్శనానికి గరిష్ఠంగా 24 గంటల వరకు సమయం పట్టింది.మరోవైపు రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురవాలని శ్రీవారిని ప్రార్థిస్తూ తిరుమల ధర్మగిరి వేద విజ్ఞాన పీఠంలో కారీరిష్టి యాగం, వరుణజపం, పర్జన్యశాంతి హోమాలు సోమవారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ధర్మగిరి వేద విజ్ఞాన పీఠం ప్రిన్సిపాల్ కెఎస్ఎస్.అవధాని ఆధ్వర్యంలో 32 మంది వేద, శ్రౌత, స్మార్థపండితులు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో యాగాలు, జపాలు, పారాయణాలు నిర్వహిస్తున్నారు. ఆరుగురు ఋత్వికులు కారీరిష్టి యాగం చేపడుతున్నారు. 12 మంది ఋత్వికులు గోగర్భం తీర్థంలో నడుము లోతు నీళ్లలో నిల్చుని వరుణ, పర్జన్య మంత్రాలను పఠించారు. అదేవిధంగా ఏడు వేద శాఖలకు చెందిన 14 మంది ఋత్వికులు రామాయణం, భాగవతం, మహాభారతంలోని విరాటపర్వం పారాయణం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వేద విజ్ఞాన పీఠం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.టీటీడీ తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర గోసంరక్షణశాలలో సెప్టెంబరు 4న గోకులాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించనున్నారు. శ్రీకృష్ణ జన్మదిన వేడుకలకు గోసంరక్షణశాల ఆధ్యాత్మిక వేదికగా నిలవనుంది. భక్తిభావాన్ని పెంపొందించేలా గోపూజతో పాటు వేదపఠనం, భజనలు, కోలాటాలు, సంకీర్తనలు, హరికథ తదితర కార్యక్రమాలను టీటీడీ నిర్వహించనుంది. గోకులాష్టమి రోజున ఉదయం 5 గంటలకు శ్రీ వేణుగోపాలస్వామివారికి అభిషేకం, 6 గంటలకు వేణుగానం, 7.30 గంటలకు వేదపఠనం నిర్వహిస్తారు. టీటీడీ దాససాహిత్య ప్రాజెక్టు కళాకారులచే భజనలు, కోలాటాలు, ఉదయం 8 గంటలకు అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులచే శ్రీహరి సంకీర్తనలు ఆలపిస్తారు. ఉదయం 10 గంటలకు శ్రీ వేణుగోపాలస్వామివారి సన్నిధిలో గోపూజ, హారతి నిర్వహిస్తారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. భక్తులకు స్వామివారి దర్శనం, ప్రసాదం పంపిణీ చేస్తారు. సాయంత్రం టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణుని దివ్య లీలలు, గోసేవ మహత్యాన్ని వివరించే హరికథ నిర్వహించనున్నారు.

## 'కాలుష్యం కలుపుతున్నారు.. పన్నులు ఎగ్గొడుతున్నారు'

-మొదటిపేజీ తరువాయి
వెలిబుచ్చారు.
రాజమహేంద్రవరం నగరం మొత్తం దాదాపు 70 మిలియన్ లీటర్ల ద్రవ వ్యర్థాలు ఉత్పత్తి అవుతుంటే, ఆ మిల్లు నుంచి 35 మిలియన్ లీటర్ల వ్యర్థాలు వస్తున్నాయని పవన్ కల్యాణ్ తెలిపారు. ఆ వ్యర్థాల్లో పరిమితికి మించి కాలుష్య కారకాలు ఉన్నట్టు నిర్ధారణ అయ్యిందన్నారు. లీటర్ నీటికి 36 మిల్లీగ్రాముల బయో కెమికల్ ఆక్సిజన్ డిమాండ్ (బీఓడీ) ఉందని, నిర్ణీత ప్రమాణాల కంటే 20 శాతం అధికమని తెలిపారు. ఫాస్ఫేట్ 5.3 మిల్లీగ్రాములు, సల్ఫైడ్స్ 3.4 మిల్లీగ్రాములు ఉన్నట్లు చెప్పారు. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రమాణాలతో పోలిస్తే ఇది 70 శాతం అధికమని వివరించారు.
కంపెనీని సీజ్ చేయొచ్చు కానీ
కాలుష్యం కారణంగా నీటిలో ఆక్సిజన్ శాతం తగ్గి జలచరాల మనుగడకు ఇబ్బంది అవుతోందని, గోదావరి నది సహజ పర్యావరణ వ్యవస్థ దెబ్బ తింటోందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. తాను క్షేత్రస్థాయిలో పర్యటించి భూగర్భ జలాలు కలుషితం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని చెప్పినా పాటించలేదని మండిపడ్డారు. మీ ఉల్లంఘనలకు పరిశ్రమలో కార్యకలాపాలు నిలిపివేసి కంపెనీని సీజ్ చేయొచ్చు, ఏకంగా లైసెన్స్ రద్దు చేయొచ్చన్నారు. అయినప్పటికీ పరిశ్రమలను ఇబ్బంది పెట్టకూడదన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ముందస్తు హెచ్చరికగా షోకాజ్ నోటీసులు ఇచ్చి తప్పుని సరిదిద్దుకునే అవకాశం ఇచ్చి మూడు నెలలైనా స్పందన లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.
ఆంధ్రా పేపర్స్ లిమిటెడ్ కి సమన్స్ జారీ
కాలుష్య నియంత్రణ మండలి అధికారులు సూచనలు కనీస స్పందన పూర్తిగా కొరవడిందన్నారు. అందుకే కాలుష్య నియంత్రణ మండలి అధికారులు తక్షణం ఆంధ్రా పేపర్స్ లిమిటెడ్?కి సమన్స్ జారీ చేసి నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్, అదనపు అడ్వకేట్ జనరల్‌తో పాటు ప్రభుత్వ న్యాయవాదులు, స్టాండింగ్ కౌన్సిళ్లు ఇటువంటి ఉల్లంఘనలకు సంబంధించిన కేసుల విచారణను త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలన్నారు. ప్రజా ప్రయోజనాలు, పర్యావరణ పరిరక్షణకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతాంశంగా ముందుకు తీసుకువెళ్తుందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## ఏపీలో లోకల్ బీపీ..

-మొదటిపేజీ తరువాయి
షురూ చేసింది. అటు, వైసీపీ కూడా ఎథికల్లీ, టెక్నికల్లీ, పొలిటికల్లీ అన్ని విధాలుగా లోకల్ హీట్‌కి ఎదురొడ్డి పోరాడాలని డిసైడైంది. అందుకోసం కావల్సిన అస్త్రాల్ని శస్త్రాల్ని తెగ వాడేస్తోంది. ఎన్నికలు మొదలుకాకముందే కాక రేపుతున్న లోకల్ పాలిటిక్స్.. అక్టోబర్ నెల వచ్చి, ఎన్నికల షెడ్యూల్ గనుక రిలీజైతే ఇంకెంత కేక పుట్టిస్తాయో కదా? వరుస అధికారిక కార్యక్రమాలతో బిజీ షెడ్యూల్‌తో సతమతం ఔతున్నా తన ముందున్న అతిపెద్ద రాజకీయ బాధ్యతను కూడా మర్చిపోయే మూడ్‌లో లేరు కూటమి ప్రభుత్వ అధినేత చంద్రబాబు. గురువారం క్యాబినెట్ సమావేశం ఐపోయ్యాక.. గంటన్నర సేపు మంత్రులతో ప్రైవేట్‌గా మాట్లాడారు సీఎం చంద్రబాబు. అన్నీ పక్కా పొలిటికల్ మాటర్సే. చర్చంతా స్థానిక సంస్థల ఎన్నికల చుట్టూనే తిరిగింది. పట్టణ స్థానికసంస్థలు, పరిషత్ ఎన్నికలు అక్టోబర్ ఆఖరుకల్లా పూర్తి చేస్తామని, ఆలోగా అన్ని లీగల్...

## పల్లె చెరువులకు కొత్త కళ

-మొదటిపేజీ తరువాయి
కళ్యాణ్ దార్శనికత, అభివద్ధి పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతతో చెరువులకు కొత్త జీవం పోయడమే కాకుండా, వాటిని మరింత సమర్థవంతమైన సాగునీటి వనరులుగా తీర్చిదిద్దే దిశగా విస్తత స్థాయిలో అభివద్ధి పనులు చేపడుతున్నారు. చెరువుల ఆధునీకరణ ద్వారా భూగర్భ జలాలను పెంపొందించడం, పర్యావరణ సమతౌల్యాన్ని కాపాడటం, సాగునీటి సామర్థ్యాన్ని బలోపేతం చేయడంతోపాటు గ్రామీణ ప్రజలకు మరింత మెరుగైన, ఆహ్లాదకరమైన జీవన వాతావరణాన్ని అందించాలన్న సమగ్ర లక్ష్యంతో ఈ అభివద్ధి కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం కోసం మొత్తం రూ.50 కోట్లు మంజూరు కాగా, ఇప్పటి వరకు 26 చెరువులను సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. అనంతపురం, పల్నాడు, శ్రీ సత్యసాయి, చిత్తూరు, కర్నూలు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, కాకినాడ, గుంటూరు జిల్లాల్లో ఇప్పటికే చెరువుల అభివద్ధి పూర్తయ్యి ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. మిగిలిన పనులు వివిధ దశల్లో శరవేగంగా కొనసాగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా చెరువుల అభివద్ధికి పెద్దపీట వేస్తూ, ఆయా ప్రాంతాల అవసరాలకు అనుగుణంగా పనులను చేపడుతున్నారు. ఈ కార్యక్రమం పూర్తయితే చెరువుల నీటి నిల్వ సామర్థ్యం పెరగడంతోపాటు సాగు నీటి వనరులు మరింత బలోపేతం కానున్నాయి. అలాగే భూగర్భ జలాల వద్ధికి తోడ్పడనున్నాయి. చెరువుల ఆధునీకరణ ప్రక్రియలో భాగంగా చెరువు గట్ల బలోపేతం, వాకింగ్ ట్రాక్‌ల ఏర్పాటు, ప్రవేశ ద్వారాల నిర్మాణం, సోలార్ లైట్ల ఏర్పాటు, సిట్టింగ్ బెంచ్‌ల ఏర్పాటు వంటి పనులు చేపడుతున్నారు. పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా పార్కుల ఏర్పాటు చేయడంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని దష్టిలో ఉంచుకుని ఓపెన్ ఎయిర్ జిమ్ పరికరాలను కూడా ఏర్పాటు చేస్తున్నారు. దీంతో పాటు చెరువుల సుందరీకరణ పనులకు ప్రాధాన్యం ఇస్తూ, వాటిని ప్రజల విశ్రాంతి, ఆరోగ్యం, వినోదానికి అనువైన కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నారు. ఇప్పటికే చిత్తూరు జిల్లా, కుప్పం నియోజకవర్గం పరిధిలోని వెదుళ్ల చెరువు, కాకినాడ రూరల్ నియోజకవర్గం పరిధిలోని పండూరు చెరువు, గుంటూరు జిల్లా వెంగళాయపాలెం చెరువు, అనంతపురం జిల్లాలో గుడిశెలపల్లి చెరువు, నెల్లూరు జిల్లాలోని వింజమూరు, శ్రీ సత్యసాయి జిల్లా పాలసముద్రం తదితర చెరువులు పూర్తి స్థాయి అభివద్ధి పనులు పూర్తి చేసుకుని ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి.

## కూటమిలో మైక్రో మేనేజ్‌మెంట్

**ఏలూరు :** నరసాపురం నియోజకవర్గంలో నిర్వహించిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్థానిక జనసేన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ పనితీరుపై బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేయడం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పెద్ద చర్చకు దారితీసింది. నియోజకవర్గానికి చెందిన 25 కేపీఐ సూచీల్లో 23 మైనస్ ఉన్నాయని సభాముఖంగా స్పష్టం చేస్తూ, నోడల్ అధికారిని మార్చాలని కలెక్టర్‌ను ఆదేశించడం, అధికారులకు గట్టిగా క్లాస్ తీసుకోవడం కలకలం రేపింది. పాలనా సంస్కరణలు, పనితీరు ఆధారిత నాయకత్వంపై చంద్రబాబుకు ఉన్న పట్టుకు ఇది నిదర్శనమే అయినా, మిత్రపక్ష ఎమ్మెల్యేను ప్రజల ముందే అలా నిలదీయడం కూటమి ధర్మానికి విఘాతం కలిగిస్తుందా అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.తెలుగుదేశం పార్టీ అధినేతగా సొంత పార్టీ ఎమ్మెల్యేలను, మంత్రులను చంద్రబాబు వేదికలపై లేదా సమీక్షా సమావేశాల్లో హెచ్చరించడం దశాబ్దాలుగా వస్తున్న శైలి. టీడీపీ ప్రజాప్రతినిధులు ఆ వ్యాఖ్యలను పార్టీ పెద్ద ఇచ్చే హెచ్చరికగా పరిగణిస్తారు. కానీ, కూటమి భాగస్వామి అయిన జనసేన పార్టీ ప్రజాప్రతినిధి విషయంలో అదే వ్యూహాన్ని వర్తింపజేయడం పొలిటికల్ ప్రోటోకాల్‌ను ఉల్లంఘించడమేనని భావిస్తున్నారు. జనసేన ఎమ్మెల్యేలు నేరుగా పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పనిచేస్తుండటంతో, వారి పనితీరుపై చర్యలు లేదా హెచ్చరికలు ఉంటే అంతర్గత సమన్వయ కమిటీల ద్వారా లేదా పవన్ కళ్యాణ్ ద్వారా ఇప్పించడమే సరైన పద్ధతిగా చెబుతున్నారు. ఈ బహిరంగ వ్యాఖ్యల పట్ల జనసేన కేడర్, జనసైనికులు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. తమ ఎమ్మెల్యేకు పనితీరు సరిగా లేకపోతే సరిదిద్దే బాధ్యత తమ అధినేత పవన్ కళ్యాణ్‌ది అని, మైకుల ముందుకు వచ్చి ఒక నియోజకవర్గ ప్రజాప్రతినిధి ఇమేజ్‌ను ప్రజల ముందు తగ్గించడం వల్ల రాబోయే రోజుల్లో గ్రౌండ్ లెవెల్‌లో కేడర్ మధ్య వైషమ్యాలు పెరుగుతాయని వారు ఆందోళన చెందుతున్నారు. మిత్రపక్ష నాయకుడి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా పబ్లిక్ వేదికలపై మాట్లాడటం వల్ల క్షేత్రస్థాయిలో టీడీపీ, జనసేన శ్రేణుల మధ్య ఉండాల్సిన ఐక్యత దెబ్బతినే ప్రమాదం ఉంది. ఇది రాబోయే రోజుల్లో మరింత పెద్ద రాజకీయ వివాదానికి ఆజ్యం పోసే అవకాశముంది. రేపు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏదైనా ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు, పాలనాపరమైన లోపాలున్న ఏదేని టీడీపీ ఎమ్మెల్యేను లేదా టీడీపీ మంత్రుల నియోజకవర్గాలను ఉద్దేశించి ఇదే తరహాలో వ్యాఖ్యలు చేస్తే పరిణామాలు ఎలా ఉంటాయనే ప్రశ్న వస్తోంది. పవన్ కళ్యాణ్ కూడా టీడీపీ ప్రజాప్రతినిధులపై బహిరంగంగా విమర్శలు గుప్పిస్తే, అది పొత్తు ధర్మానికి ముగింపు పలికి రెండు పార్టీల మధ్య పరస్పర దాడులకు దారితీస్తుంది.

## కొండలమ్మ అమ్మవారి దేవస్థానములోశ్రావణమాసం సామూహిక వరలక్ష్మి వ్రతాలు

**గుడివాడ సెప్టెంబర్ 4(మీ వార్త ప్రతినిధి )** కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో శ్రావణమాసం సందర్భంగా శ్రీ అమ్మవారి సన్నిధిలో సాముహికవరలక్ష్మి వ్రత పూజా కార్యక్రమం ఉదయం 10.00ల నుండి దేవస్థానముఖ్య అర్చకులు శ్రీ రుద్రపాక శివ సంతోష శర్మ గారి అద్వర్యంలో మరియు శిష్యబృదంచే గణపతిపూజ ,కలశఆవాహన ,వరలక్ష్మి పూజకార్యక్రమాల సామూహికంగా మహిళలచే నిర్వహించబడినవి .ఈ పూజా కార్యక్రమంలో షుమారు 300 మంది మహిళలు పాల్గొన్నారు. ఈపూజా అనంతరం టిడిపి నాయకులు శ్రీ కొడాలి రామరాజు వారి కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో అన్నప్రసాద వితరణ జరిగినది. ఈ అన్నప్రసాద వితరణ షుమారు 1200 భక్తులుస్వీకరించియున్నారు సదరు కార్యక్రమాలకు ముఖ్య అతిధులుగా ఏపీ ఎస్ డబ్ల్యు సి చైర్మన్ శ్రీ రావి వెంకటేశ్వర రావు గారు, టిడిపి సినియర్ నాయకులు శ్రీ చేకూరు జగన్మోహనరరావుగారు ఇతర కూటమి



నాయకులూ పాల్గొన్నారు .వారిని ఆలయ మర్యాదలతో స్వాగతంపలికి దర్శనం అనతరం శ్రీ అమ్మవారి శేష వస్త్రం తో సత్కరించి ప్రసాదమును అందజేయడంజరిగింది .అన్నప్రసాదవితరణ అనంతరం అన్నప్రసాద దాత శ్రీ కొడాలిరామరాజు మరియు వారి కుటుంబ సభ్యులను దేవస్థాన మర్యాదలతో సత్కరించడం జరిగినది గుడ్లవల్లేరు ఎస్సై శ్రీ సత్యనారాయణ . వారి సిబ్బంది భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా కార్యక్రమములు పూర్తయ్యే వరకు బందోబస్తు గా ఉన్నారు, గుడివాడ డా "గురురాజు గవర్నమెంట్ హోమియోపతి హాస్పటల్ డాక్టర్లు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి భక్తులకు వైద్య సేవలు అందించినారు.

ఈ కార్యక్రమంలో శ్రీ దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీ ఈడే వెంకట విష్ణు మోహన్ రావు ,తూము రాజ్యలక్ష్మి,గుడ్లవల్లేటివాణి,పెదిబోయినశ్యామలాదేవి,ముగ ంఆంజనేయులు,మన్నెంవీరనాగేంద్రరావు ,వడ్లమూడి రవీంద్ర బాబు , పెన్నేరుశేఖర్ ,ఉస్తేలకోటేశ్వరమ్మ గార్లు పాల్గొనినారు.

## 1,800 కోట్ల బిజినెస్ వృద్ధి..పి ఏ సి ఎస్ కంప్యూటరీకరణ, యూ పి ఐ తో కేడీసీసీ బ్యాంక్‌లో మార్పులు

### మాజీ మంత్రివర్యులు, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ శ్రీ నెట్టెం రఘురామ్



**కృత్తివెన్ను సెప్టెంబర్ 4 (మీ వార్తా విలేకరి)** శేరిలక్ష్మీపురం నూతన కేడీసీసీ బ్యాంక్ బ్రాంచిని ప్రారంభించిన మాజీ మంత్రి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ శ్రీ నెట్టెం రఘురామ్ కృత్తివెన్ను మండలం లక్ష్మీపురం గ్రామంలో కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్ (కేడీసీసీ బ్యాంక్) శేరిలక్ష్మీపురం నూతన బ్రాంచి ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ శ్రీ నెట్టెం రఘురామ్ , పెడన శాసనసభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొని నూతన బ్రాంచిని ప్రారంభించారు.ఈ సందర్భంగా కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ శ్రీ నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ.. తాను కేడీసీసీ బ్యాంక్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం బ్యాంక్ మొత్తం వ్యాపారాన్ని ?1,800 కోట్ల మేర పెంచామని తెలిపారు. రైతులు, ఖాతాదారులకు మరింత మెరుగైన సేవలు అందించడంతో పాటు కేడీసీసీ బ్యాంక్‌ను ఆధునిక సహకార బ్యాంకింగ్ వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు అనేక కీలక సంస్కరణలు చేపట్టామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు బ్యాంకింగ్ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పి ఏ సి ఎస్) కంప్యూటరీకరణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చామని శ్రీ నెట్టెం రఘురామ్ గారు తెలిపారు. పి ఏ సి ఎస్ లను ఆధునికీకరించడం ద్వారా రైతులకు రుణాలు, డిపాజిట్లు, వ్యవసాయ సేవలు, ఇతర బ్యాంకింగ్ సేవలను వేగంగా, పారదర్శకంగా అందించే అవకాశం ఏర్పడిందన్నారు. అదేవిధంగా సహకార రంగంలో డిజిటల్ బ్యాంకింగ్‌ను ప్రోత్సహిస్తూ పి ఏ సి ఎస్ స్థాయిలో యూ పి ఐ సేవలను ప్రవేశపెట్టిన తొలి బ్యాంక్‌గా కేడీసీసీ బ్యాంక్ ప్రత్యేక గుర్తింపు సాధించిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా డిజిటల్ చెల్లింపులను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా రైతులు, ఖాతాదారులకు బ్యాంకింగ్ సేవలు మరింత సులభతరమయ్యాయని అన్నారు.బంటుమిల్లి పరిధిలో డ్వాక్రా మహిళలకు ?2.50 కోట్ల రుణాల పంపిణీ,ఈ సందర్భంగా బంటుమిల్లి బ్రాంచి పరిధిలో డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులకు ?2.50 కోట్ల విలువైన రుణాలను పంపిణీ చేశారు. మహిళా సంఘాలకు ఆర్థికంగా చేయూతనందిస్తూ, స్వయం ఉపాధి, చిన్నతరహా వ్యాపారాలు, కుటుంబ ఆర్థిక అభివృద్ధికి అవసరమైన రుణ సౌకర్యాలను అందించడం ద్వారా మహిళా సాధికారతకు కేడీసీసీ బ్యాంక్ అండగా నిలుస్తోందని శ్రీ నెట్టెం రఘురామ్ గారు తెలిపారు.రైతుల సంక్షేమంతో పాటు గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబనకు కూడా సహకార బ్యాంకింగ్ వ్యవస్థ ద్వారా ప్రోత్సాహం అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అర్హత కలిగిన రైతులు, మహిళా సంఘాలు, ఖాతాదారులకు అవసరమైన రుణ సౌకర్యాలను సకాలంలో అందించేందుకు కేడీసీసీ బ్యాంక్ నిరంతరం కృషి చేస్తోందన్నారు.రైతుల సంక్షేమమే కేడీసీసీ బ్యాంక్ ప్రధాన లక్ష్యమని శ్రీ నెట్టెం రఘురామ్ స్పష్టం చేశారు. రైతులకు అవసరమైన రుణ సౌకర్యాలను సకాలంలో అందించడంతో పాటు, వారి ఆర్థిక అవసరాలకు అనుగుణంగా సహకార వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. పి ఏ సి ఎస్ లు కేవలం రుణాలు అందించే సంస్థలుగా కాకుండా రైతులకు అవసరమైన వివిధ సేవలను అందించే బలమైన గ్రామీణ ఆర్థిక కేంద్రాలుగా అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.శేరిలక్ష్మీపురం నూతన బ్రాంచి అందుబాటులోకి రావడంతో లక్ష్మీపురం మరియు పరిసర ప్రాంతాల రైతులు, ఖాతాదారులకు కేడీసీసీ బ్యాంక్ సేవలు మరింత చేరువ కానున్నాయని శ్రీ నెట్టెం రఘురామ్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను మరింత విస్తరిస్తూ, రైతుల ఆర్థిక అవసరాలకు అనుగుణంగా సహకార బ్యాంకింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి నిరంతరం కృషి చేస్తామని అన్నారు.సహకార వ్యవస్థతో గ్రామీణ ఆర్థికాభివృద్ధిపెడన ఎమ్మెల్యే శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు రైతుల సంక్షేమానికి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఎంతో కీలకమైనవని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు అవసరమైన రుణ సౌకర్యాలు, వ్యవసాయ సేవలు అందించడంలో సహకార బ్యాంకులు, పి ఏ సి ఎస్ లు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.సహకార సంఘాల పాలకవర్గాలు సమర్థవంతంగా, బాధ్యతాయుతంగా పనిచేసినప్పుడే రైతులకు మరింత మెరుగైన సేవలు అందించడంతో పాటు వారికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని సకాలంలో అందించేందుకు అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతుల అవసరాలను గుర్తించి వారికి అందుబాటులో ఉండే విధంగా సహకార వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ సీఈఓ శ్రీ శ్యామ్ మనోహర్ , జీఎం శ్రీ చంద్రశేఖర్ , కూటమి నాయకులు, కార్యకర్తలు, సహకార సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, రైతులు, డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులు, ఖాతాదారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెంలో 7,550 మత్తు ఇంజెక్షన్లు లభ్యం

**ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం ఆగస్టు 4: (మీ వార్త ప్రతినిధి)** మత్తు ఇంజెక్షన్ల గుట్టు విప్పేందుకు డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు, ఈగల్ టీమ్ తనిఖీలు జంగారెడ్డిగూడెంలో రెండో రోజైన గురువారం కొనసాగాయి. ఈ తనిఖీలలో డాంగేనగర్‌లోని ఒక కార్పెంటరీ దుకాణంలో దాచిన 7,550 ట్రెమడాల్ ఇంజెక్షన్లను స్వాధీనం చేసుకున్నారు. ఇవి క్యూటీడీఐఎల్ 008 బ్యాచ్‌కు చెందినవిగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు మల్లికార్జునరావు, అబిద్ అలీ తెలిపారు. బుధవారం నిర్వహించిన దాడులలో పట్టణంలోని లక్ష్మీ శ్రీనివాస్ మెడికల్ ఏజెన్సీ నిర్వాహకుడు కిశోర్ తన వద్ద ఇంజెక్షన్లు లేవని, వాటిని డంపింగ్ యార్డులో ధ్వంసం చేసినట్లు తప్పుదోవ పట్టించారు. అయితే అధికారుల విచారణలో గురువారం గుట్టు విప్పారు. తనిఖీలు జరిగితే ఎవరికీ దొరకకుండా డాంగేనగర్‌లోని తన స్నేహితుడు వేములూరి కుమార్ నిర్వహించే శ్రీగాయత్రి టీఎంసీ ఉడ్‌వర్క్స్‌లో నాలుగు బాక్సలలో దాచినట్లు చెప్పారు. వీటిలో ఉన్న 7,550 ఇంజెక్షన్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

**కొనసాగుతున్న దాడులు :**

మత్తు ఇంజెక్షన్ల రాకెట్ జంగారెడ్డిగూడెం పరిసర మండలాలతోపాటు తెలంగాణ రాష్ట్రానికి విస్తరించింది. దీంతో ఔషధ తనిఖీ అధికారులు, ఈగల్ టీమ్ మత్తు ఇంజెక్షన్లు ఎక్కడెక్కడికి చేరాయనే సమాచారం రాబట్టేందుకు తనిఖీలు కొనసాగిస్తున్నారు. లక్ష్మీ శ్రీనివాస్ మెడికల్స్ నిర్వాహకుడు కిశోర్ మరి కొన్ని దుకాణాలకు ట్రెమడాల్ ఇంజెక్షన్లు విక్రయించారు. ఇతని నుంచి జంగారెడ్డిగూడెం పట్టణంలోని శ్రీభవానీ మెడికల్స్ నిర్వాహకుడు 3 వేలు కొన్నారు. దీంతో ఈ దుకాణంలోను రాత్రి పొద్దుపోయే వరకు అధికారులు తనిఖీలు చేశారు. ఈ ఏజెన్సీ నిర్వాహకులు మరి కొన్ని దుకాణాలకు వీటిని విక్రయించినట్లుగా సమాచారం. వీటిలోనూ తనిఖీలు చేస్తామని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జునరావు తెలిపారు. దాడులలో ఈగల్ టీమ్ బృందం రత్నరాజు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఆరుళ్లలో అట్టహాసంగా కనకదుర్గాదేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 4, (మీ వార్త ప్రతినిధి)** తాడేపల్లిగూడెం మండలం ఆరుళ్లలో శ్రీ గణపతి, సుబ్రహ్మణ్య, అభయాంజనేయ సహిత శ్రీ కనకదుర్గా దేవి అమ్మవారి ఆలయ ప్రతిష్ట మహోత్సవం శుక్రవారం కన్నుల పండుగగా సాగింది. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ మూడు రోజులుగా సాగుతున్న ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్,తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల బాబ్జి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్డి రఘురామ్ నాయుడు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరుళ్ల గ్రామంలో అమ్మవారి ఆలయ ప్రతిష్ట జరగడం ఎంతో సంతోషంగా ఉంది. గ్రామస్తులందరి సహకారంతో ఇంతటి దివ్యమైన ఆలయాన్ని నిర్మించడం అభినందనీయం. అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను. ఆలయ అభివృద్ధికి నా వంతు సహకారం ఎప్పుడూ ఉంటుంది" అని అన్నారు.అనంతరం ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే రూ.20 వేలు విరాళంగా అందించారు. అలంపురం పెద్ద కృష్ణంరాజు అమ్మవారికి అరకాసు బంగారం మంగళసూత్రాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు వాడపల్లి వెంకట సత్యసాయి, వాడపల్లి సుధీర్ కుమార్, వంశీకృష్ణ, మాజీ సర్పంచులు గూడవల్లి నాగేశ్వరరావు, మాకరాజు సతీష్, కూటమి నాయకులు బెజవాడ శ్రీను, శనగన రాంబాబు, మిద్దె కనకారావు, చితకన శ్రీను, ర్యాలీ నాగు, వీరుల నాని తదితరులు పాల్గొన్నారు.



## డోర్ టు డోర్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న -మాజీ ఏఎంసి చైర్మన్ మద్దాల సుబ్రహ్మణ్యేశ్వరావు



**అయినవిల్లి సెప్టెంబర్ 04 (మీ వార్త విలేఖరి రవి).**తోత్తరమూడి గ్రామంలో టి టి ఆర్ నగర్ మరియు ముక్తేశ్వరం అగ్రహారం లో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం డోర్ టు డోర్ క్యాంపెనింగ్ నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఏఎంసీ చైర్మన్ మరియు ఈ గన్నవరం నియోజవర్గం క్లస్టర్ 11 ఇంచార్జ్ మద్దాల సుబ్రహ్మణ్యేశ్వర రావు గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఈ రెండేళ్ల కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన సంక్షేమం మరియు అభివృద్ధి గురించి ప్రజలకు వివరించడం జరిగినది ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ మద్దాల రవి ప్రకాష్ మాజీ ఎంపీటీసీ గెద్దం అప్పారావు 186 బూత్ కన్వీనర్ ఇంజె కళ్యాణ్ గెద్దం వంశి తోటకూర బాబి గిడ్ల సుధీర్ మరియు తదితరులు పాల్గొన్నారు..

## దోమల నిర్మూలన మందు పిచ్ కారి పాల్గొన్న- హెల్త్ అసిస్టెంట్ సూర్యనారాయణ



**మామిడికుదురు సెప్టెంబర్ 04(మీ వార్త విలేఖరి రవి).** పాశర్లపూడి లంకలో లూటుకూరు హెల్త్ అసిస్టెంట్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో దోమల నిర్మూలన ముందు పిచ్ కారి చేయటం జరుగుతుంది. ఆయన మాట్లాడుతూ చాలా గ్రామంలో మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ మొదలైనవి దోమలు ద్వారా వ్యాప్తి చెందుతున్నాయి. దోమలు గుడ్లు పెట్టకుండా నివారించడానికి అవి వ్యాప్తి చెందకుండా దోమల నిర్మూల మందులు పిచ్చి కారి చేస్తున్నాము అని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు సహాయం చేస్తున్న సంధిపూడి హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ



**ఆలమూరు, సెప్టెంబర్ 4(మీ వార్త ప్రతినిధి )** సంధిపూడి గ్రామంలో హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ద్వారా పేద కుటుంబాలకు సహాయం చేస్తున్న కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ నెలలో ఈతకోట అంజమ్మ గారి మనవడు మరియు అంగర సుబ్బయ్య ఈ రెండు వికలాంగుల కుటుంబాలకు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు కూరగాయలు,కిరాణాఅందించి సహాయం చేయడం జరిగింది... ప్రతీ నెల ఇలానే హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ముందుకు వచ్చి మరిన్ని కుటుంబాలకు అండగా ఉంటామని తెలియచేశారు.

## పట్టించుకోని పాలకులు, అధికారులు: మల్లవరం ఎస్సీ కాలనీ వాసుల ఆవేదన



**తల్లాడ మీ వార్త ప్రతినిధి.** 4.9.2026 ఖమ్మం జిల్లా, తల్లాడ మండలం, మల్లవరం గ్రామంలోని ఎస్సీ కాలనీ ప్రజలు ఇళ్ల స్థలాలు, నివాస సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజా సమస్యలు ఒ కాలనీ వాసుల వాపోలు: పట్టించుకోని అధికారులు, పాలకులు: ప్రభుత్వాలు, అధికారులు మారుతున్నా తమ సమస్యలను ఏ ఒక్కరూ పట్టించుకోవడం లేదని స్థానికులు తీవ్ర వేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల వాగ్దానాల వరకే పరిమితం: ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు వచ్చి రకరకాల హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకుంటున్నారని, గెలిచిన తర్వాత తమ వైపు తిరిగి కూడా చూడటం లేదని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ సాయం కోసం విజ్ఞప్తి: ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తమకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేసి ఆదుకోవాలని మల్లవరం ఎస్సీ కాలనీ ప్రజలు కోరుతున్నారు.


# తిరువూరులో సెప్టెంబర్ 11న జాబ్ మేళా

**15 ప్రముఖ కంపెనీలతో ఉద్యోగ అవకాశాలు.. రూ.12 వేల నుంచి రూ.50 వేల వరకు వేతనాలు**

**తిరువూరు (తెలుగు రాష్ట్రం ప్రతినిధి ), సెప్టెంబర్ 4:** నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్డీసీ) ఆధ్వర్యంలో తిరువూరులో ఈ నెల 11న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి, నైపుణ్యాభివృద్ధి అధికారి సి. మధుభూషణ్ రావు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. తిరువూరులోని శ్రీ వాహిని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో ఉదయం 9 గంటలకు జాబ్ మేళా ప్రారంభమవుతుందని తెలిపారు. సుమారు 15 ప్రముఖ కంపెనీలు ఈ మేళాలో పాల్గొని వివిధ ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు వెల్లడించారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, బీటెక్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన 18 నుంచి 35 ఏళ్ల లోపు యువతీ, యువకులు అర్హులని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.12 వేల నుంచి రూ.50 వేల వరకు వేతనంతో పాటు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.

ముందుగా నమోదు తప్పనిసరి

ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు ముందుగా నైపుణ్యం పోర్టల్‌లో తమ పూర్తి వివరాలతో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు. "నైపుణ్యం పోర్టల్ నమోదు" ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు రెజ్యూమ్ లేదా బయోడేటాతో పాటు ఆధార్ కార్డు, ఆధార్‌కు లింక్ అయిన ఫోన్ నంబర్, పాన్ కార్డు కాపీ, విద్యార్హత ధ్రువపత్రాల జిరాక్స్ కాపీలు తీసుకురావాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం సీతా మహాలక్ష్మి (8331890681), మోహనరావు (9346595070)ను సంప్రదించాలని జిల్లా ఉపాధి, నైపుణ్యాభివృద్ధి అధికారులు సి. మధుభూషణ్ రావు, సీపాన శ్రీనివాసరావు తెలిపారు.


Andhra Pradesh State Skill Development Corporation
Department of Skills Development, Employment & Training, SEEDAP
JOB MELA in NTR DISTRICT
Date: 11-Sep-2026 ; Time: 09:00 AM
Venue: Sree Vahini Institute of Science & Technology, TIRUVURU – NTR Dist.

| S.No | Company Name | Job Role | Qualification | Gender | Age | Salary | Vacancies | Work Location |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Accenture | Customer Service Executive | Degree | Male / Female | 18 to 25 | 30000 Per Month | 50 | Bangalore, Pune |
| 2 | Axis Bank | Assistant Manager | Any Degree (B.Tech also Eligible) | Female | 29 Years below | 35000 - 38000 Per Month | 12 | AP, Telangana |
| 3 | TATA Electronics | Trainee (Assembling Process) | Intermediate | Female | 18 to 25 | 16000 Per Month + Incentives | 50 | Bangalore |
| 4 | ICICI Bank | Relationship Manager | Any Graduate (B.Tech Not Eligible) | Male | 25 Years Below | 27000 Per Month | 25 | Andhra Praadesh |
| 5 | Innovsourse Services Pvt Ltd | Branch Relationship Executive(Inside Bank), Relationship Executive, Team Leader, Telecallers, Relationship Manager, Business Development Manager | Intermediate & Any Degree | Male / Female | 18 to 35 | 18000 -35000 Per Month + Incentives | 20 | Vijayawada, Guntur, Hyderabad |
| 6 | Team Lease | Sales Assistant, SR. Sales Assistant | SSC, Intermediate and Any Degree | Male | 18 to 38 | 18000 - 24000 Per Month + Incentives | 40 | Vijayawada, Guntur, Vizag, Tirupathi |
| 7 | Skillza Global Pvt Ltd | Trainee Engineers, ITI Technicians, Trainee Chemists, Trainee Field Sales Executive, Sr. Fitter & Sr Electricians | Intermediate, ITI, Diploma, B.Tech (ECE, EEE, Mechanical) & Degree Freshers | Male | 18 to 35 | 18000 - 35000 Per Month | 500 | Andhra & Telangana |
| 8 | Bigbasket | Picker & Packer | SSC and Above | Male / Female | 18 to 29 | 15000 – 24000 Per Month + Incentive | 75 | Vijayawada, Guntur |
| 9 | IOS Educational Services | Telecallers, Social Media Manager, Office Manager | SSC, Intermediate, Degree | Male / Female | 25 to 35 | 12000 – 25000 Per Month | 12 | Vijayawada, Guntur |
| 10 | SPNN (Schneider) | Assemble Operator | Intermediate & Above | Female | 18 to 23 | 16500 Per Month | 50 | Telangana |
| 11 | MRF | NAPS Trainee | SSC & Above | Male | 18 to 25 | 19000 Per Month | 100 | Hosur |
| 12 | AVSAR | Assemble Operator | Inter & Above | Female | 18 to 25 | 14000 - 16000 Per Month + Free Food & Accommodation | 200 | Tamil Nadu & Karnataka |
| 13 | Mukku Finance | Customer Support Executive | Graduate | Female | 20 to 35 | 13000 - 20000 Per Month | 100 | Vijayawada, Vizag, Hyderabad |
| 14 | Varun Motors | Service Advisors, Asst. Technicians, Telecallers, Sales Executives, Drivers, Electricians, Account Executives, Cashiers | SSC to Any Degree | Male / Female | 18 to 30 | 13000 – 25000 Per Month + Incentives | 189 | Overall NTR District |
| 15 | Blue Star | Assembly Operators | SSC,ITI,Diploma,B.Tech | Male | 18 to 25 | 20900 Per Month | 25 | Tada |

Documents Required: Multiple Resumes, Xerox copies of Qualification Certificates, Aadhar & PAN
Registration Link & QR Code: https://naipunyam.ap.gov.in/user-registration
Contact: 8331890681, 8328252829, 8712495530, 90326 33548, 97000 25833

# బాలల హక్కులు,బాలల రక్షణ చట్టాలపై అవగాహనా సదస్సు




**ముమ్మిడివరం సెప్టెంబర్ 4 మీవార్త ప్రతినిధి**
డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా,జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.నాగమణి ఆదేశాల మేరకు,చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 ఆధ్వర్యంలో ముమ్మిడివరం మండలం గాడిలంక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల హక్కులు,బాలల రక్షణ మరియు బాలలకు సంబంధించిన చట్టాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.ఉదయభాస్కరరావు అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీ బి.శ్రీనివాసరావు హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ,ప్రతి విద్యార్థి జీవితంలో ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకుని,ఆ లక్ష్య సాధన దిశగా క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులు చెడు వ్యసనాలు, ఆకర్షణలు మరియు అనవసరమైన విషయాలకు దూరంగా ఉండి, విద్యపై పూర్తి దృష్టి సారించాలని తెలిపారు.ప్రత్యేకంగా బాలికలు విద్యార్థి దశ నుంచే తమ హక్కులు, రక్షణకు సంబంధించిన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు."భేటీ బచావో -- భేటీ పడావో " అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని అన్నారు.తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి,వారి బంగారు భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని సూచించారు.పిల్లలు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.
అదేవిధంగా,ఎవరైనా బాలలను ప్రేమ పేరుతో వేధించినా,లైంగిక వేధింపులకు గురిచేసినా,బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిసినా వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 లేదా పోలీస్ అత్యవసర సేవ 112కు సమాచారం అందించాలని బి.శ్రీనివాసరావు తెలిపారు.బాలల రక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. బాల్య వివాహ నిషేధ చట్టం 2006 ప్రకారం అమ్మాయికి 18 సంవత్సరాల పూర్తి కాకుండా అబ్బాయికి 21 సంవత్సరాలు పూర్తి కాకుండా వివాహం చేయకూడదని, అమ్మాయికి 18 సంవత్సరాలు వయస్సు నిండకముందు బాలికకు వివాహం చేయడం చట్టవిరుద్ధమని, బాల్య వివాహాల నిరోధక చట్టం ప్రకారం సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని వివరించారు.
బాలలపై లైంగిక నేరాలకు సంబంధించిన సందర్భాల్లో ఫోక్సో చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. 0--18 సంవత్సరాల లోపు బాలబాలికలకు ఏవైనా సమస్యలు ఎదురైనప్పుడు,బాల్య వివాహాలు, బాలలపై వేధింపులు లేదా ఇతర ప్రమాదకర పరిస్థితులు ఎదురైనప్పుడు వెంటనే టోల్‌ఫ్రీ చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 లేదా పోలీస్ 112కు సమాచారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా పిల్లలకు సురక్షిత స్పర్శ,అసురక్షిత స్పర్శ,గురించి కూడా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 సిబ్బంది పి గంగా భవాని,రమణ,సుధా,శైలజ, లోవ కుమారి పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు..

# గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ఫించన్లు జాప్యం: వలవల బాబ్జి



**తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 4 (మీ వార్త ప్రతినిధి)**
గత వైసిపి ప్రభుత్వం పాలనలో అనర్హులకు సైతం పింఛన్లు ఇవ్వడంతో ప్రస్తుతం నిజంగా అర్హులైన వారికి పింఛన్లు అందించలేకపోతున్నామని తెలుగుదేశం పార్టీ తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఇంచార్జ్ వలవల మల్లికార్జున రావు (బాబ్జి) ఆవేదన వ్యక్తం చేశారు. తాడేపల్లిగూడెం టిడిపి కార్యాలయంలో శుక్రవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన పాల్గొని ప్రజల వద్ద నుండి అర్జీలను, వినతులను స్వీకరించారు వాటిని తక్షణమే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు నారా లోకేష్ అక్టోబర్ నెలలో కొత్త పింఛన్లు ఇవ్వనట్లు ప్రకటించారన్నారు. గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో అనర్హులైన వారికి మంచం పట్టిన రోగులకు ఇచ్చే పింఛన్లు మంజూరు చేయడంతో అర్హులైన వారికి పింఛన్లు దక్కడం లేదన్నారు. రూ 15 వేలు తీసుకుంటున్న పింఛనుదారులు రోడ్లపై తిరుగుతున్న పరిస్థితి కనబడుతుందన్నారు. అటువంటివారిని గుర్తించి తొలగించాలంటే ఈ వైసీపీ లేనిపోని రాద్ధాంతం సృష్టిస్తాదన్నారు.70 సంవత్సరాలు పైబడిన అర్హత కలిగిన లబ్ధిదారులకు పింఛన్లు ఇవ్వలేకపోతున్నందుకు తాను చింతిస్తున్నట్లు బాబ్జి వెల్లడించారు.అనర్హత కలిగిన పింఛన్ దారుల ఫించన్లు ప్రభుత్వం తొలగించక ముందే పెద్ద మనసుతో తమ పింఛన్లను సరెండర్ చేయాలని కోరారు. టిడిపి సభ్యత్వం చేయించుకుని మరణించిన పది కుటుంబాలకు ప్రమాద బీమా రూ. 5 లక్షలు చెల్లించాల్సిన ఆవశ్యకత ఉందని ఇటీవల జరిగిన టీడీపీ జిల్లా సమావేశంలో తాను ప్రస్తావించానని, సంబంధిత నాయకులు త్వరలోనే పరిహారం అందించబడుతుందని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఏపీ టైలర్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.సీనియర్ టిడిపి నాయకుడిగా పార్టీ కార్యాలయంలో చెరగని ముద్ర వేసుకున్నారని, అదే అనుభవంతో మహిళలకు కుట్టు మిషన్లు ఇప్పించేందుకు ఆయన కృషి చేయాలని బాబ్జి కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ టైలర్స్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామి, పట్నాల రాంపండు,కిలపర్తి వెంకట్రావు,గురుజు సూరిబాబు,పద్మనాభుని మురళీ,కాకర్ల సుభద్ర, శ్రీరాముల విజయలక్ష్మి,స్వాతి, మొండెం లీల తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేసిన- ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

**పి. గన్నవరం సెప్టెంబర్ 04 ( మీ వార్త విలేఖరి రవి).**లంకల గన్నవరం గ్రామంలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ పనులకు నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమంలో శాసనసభ్యులు శ్రీ గిడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి మొత్తం రూ.2.78 కోట్లు ఖర్చు అవుతుండగా, ఇందులో ప్రభుత్వం రూ.1 కోటి మంజూరు చేసిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేవాలయాల అభివృద్ధి, పునర్నిర్మాణానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. నియోజకవర్గంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. అయినవిల్లి శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయంలో మూడు ఆలయాల పునర్నిర్మాణానికి రూ.1.65 కోట్లు మంజూరు కాగా, పనులు ఇప్పటికే సగం పూర్తయ్యాయని చెప్పారు. అలాగే అన్నదాన సత్రం నిర్మాణానికి రూ.5.25 కోట్లు మంజూరు చేసి, పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.
అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ దేవస్థానంలో భోజన సదుపాయాల అభివృద్ధి కోసం రూ.3 కోట్లు మంజూరు కాగా, పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు
అదేవిధంగా నియోజకవర్గంలోని ప్రధాన ఆలయాల అభివృద్ధి కోసం దేవాదాయ శాఖ ద్వారా పుష్కర గ్రాంట్ కింద రూ.14 కోట్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఆలయాల అభివృద్ధి, పునర్నిర్మాణానికి మరింత ప్రాధాన్యత కల్పిస్తోందని అన్నారు.
ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, పత్తిపాటి ఉమామహేశ్వరి, జాలం శ్రీనివాసరాజా, మార్కెట్ యార్డ్ చైర్మన్ పెనుమల లక్ష్మి, వాసంశెట్టి కుమార్ మాజీ సర్పంచ్ అవధాని ఏడుకొండలు,దారా ప్రసాద్,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# సిపిఆర్ పై అవగాహన



**చింతలపూడి, సెప్టెంబర్ 4 ( మీ వార్త ప్రతినిధి ):** జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో చింతలపూడి సర్కిల్ పోలీస్ సిబ్బందికి సి.పి.ఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఏలూరు రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ ఏ. ప్రియాంక, పోలీసులకు సిపిఆర్ ఎలా చేయాలి, స్పృహ కోల్పోయిన వ్యక్తిని గోల్డెన్ అవర్ లో ఎలా రక్షించవచ్చు అనే అంశంపై ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా అందరికీ అర్థమయ్యే రీతిలో వివరించారు, ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం డీఎస్పీ వెంకటేశ్వర్లు, చింతలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్, ఎస్సై సతీష్ కుమార్, ధర్మాజీగూడెం ఎస్సై వెంకన్న మరియు సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.
ప్రమాదాల సమయంలో పోలీసులే మొదట స్పందించే వారు కాబట్టి ఇలాంటి సిపిఆర్ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని డీఎస్పీ అభిప్రాయపడ్డారు.

## జంగారెడ్డిగూడెం మండలం లక్కవరంలో విషాదం



**ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం ఆగస్టు 4: (మీ వార్త ప్రతినిధి)**
లక్కవరంలో ఒక వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. మృతుడు కోసన తిరుమలరెడ్డి (27) గా గుర్తించారు. తాను నివాసం ఉంటున్న రేకుల షెడ్డులో ఉరి వేసుకుని మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రస్తుతం భార్య రాఖీ పండుగ నిమిత్తం కాకినాడ వెళ్లినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు భార్యకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న లక్కవరం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతికి గల కారణాలపై ఆరా తీస్తున్నారు.

## వైఎస్ఆర్ విగ్రహ ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలి

**వైసీపీ ఇంచార్జ్ వడ్డి రఘురాం నాయుడు**



**తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 3 (మీ వార్త ప్రతినిధి)** తాడేపల్లిగూడెం మండలం పుల్లాయిగూడెం గ్రామంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేశారు. విగ్రహం చేతులు, కాళ్ళు, తలను విరగ్గొట్టి బీరు సీసాలను పెట్టారు.ఈ ఘటనను తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇంచార్జ్ వడ్డి రఘురాం నాయుడు తీవ్రంగా ఖండించారు.ధ్వంసం చేసిన విగ్రహానికి రఘురాం పాలాభిషేకం చేసి,గ్రామంలో మెయిన్ రోడ్డుపై వైఎస్ఆర్ సీపీ శ్రేణులతో కలిసి బైఠాయించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా రఘురాం నాయుడు మాట్లాడుతూ, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైఎస్ఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం హేయమైన చర్య అన్నారు. గ్రామంలో రెండు రోజుల క్రితం వైఎస్ఆర్ వర్ధంతి నిర్వహించారని, దీన్ని చూసి ఓర్వలేకే దుండగులు రాత్రికి రాత్రే ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని ఆరోపించారు. జనసేన పోస్టర్ కు చిన్న నష్టం జరిగితేనే కేసులు పెట్టే పోలీసులు, ఇంత పెద్ద ఘటనపై స్పందించకపోవడం దారుణమన్నారు. వెంటనే కేసు నమోదు చేసి దుండగులను అరెస్ట్ చేయాలని, ధ్వంసమైన విగ్రహాన్ని పునరుద్ధరించి, అక్కడ లైటింగ్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, మండల, పట్టణ నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా



**అమలాపురం, మీ వార్త ప్రతినిధి, సెప్టెంబర్, 4** శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని అమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మాజీ చైర్ పర్సన్ దూడల విరీతాదేవిఫణి ల ఆర్థికసహాయంతో,పిరమిడ్ స్పిచువల్ సొసైటీ సభ్యులచే ఏర్పాటు చేసిన శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆలయంలో స్టేజ్ ప్రాంతం విద్యుద్దీపాలంకరణలతో ప్రత్యేక డెకరేషన్‌లతో ముస్తాబుచేశారు తల్లిదండ్రులు తమ చిన్నారులకు రాధా, కృష్ణుల వేషాలు వేయించి తీసుకుని వచ్చారు.చిన్నారులకు రాధా, కృష్ణుల వేషాధారణ పోటీలు నిర్వహించారు. చిన్నారులచే నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి అనంతరం ఉట్టిని కొట్టారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కంచిపల్లి అబ్బులు, ఈఓ సత్యకుమార్, దూడలఫణి, ఆలయ ట్రస్ట్ బోర్డుసభ్యులు,పిరమిడ్ స్పిచువల్ సొసైటీ సభ్యులు కొవ్వూరి గాయత్రీ మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు.

# మొండెపులంకలో జనసేన స్థూపం ఆవిష్కరణ అనంతరం కృష్ణాష్టమి వేడుకలు పాల్గొన్నా -ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణలిలి

**పి. గన్నవరం సెప్టెంబర్ 04 ( మీ వార్త విలేఖరి రవి).** మొండెపులంక గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన జనసేన స్థూపాన్ని శాసనసభ్యులు శ్రీ గిడ్డి సత్యనారాయణ ఆవిష్కరించారు. ముందుగా మొండెపులంక గ్రామంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి నూతనంగా ఏర్పాటు చేసిన జనసేన స్థూపాన్ని ప్రారంభించి, జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా పశువు షెడ్లను శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు, సిద్ధాంతాలు నచ్చి తాను జనసేన పార్టీలో చేరడం జరిగిందన్నారు. జాతీయ నాయకులను ఆదర్శంగా తీసుకుని పవన్ కళ్యాణ్ గారు జనసేన పార్టీని స్థాపించారని, ముఖ్యంగా కులాలను కలిపే ఆలోచనతో ప్రజలందరినీ ఏకం చేస్తూ ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో పార్టీని ఏర్పాటు చేశారని తెలిపారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ గారి నాయకత్వంపై నమ్మకంతో నేడు మొండెపులంక గ్రామంలో కోట నాగేశ్వరరావు గారి సమక్షంలో పెద్ద సంఖ్యలో వైఎస్ఆర్‌సీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలు జనసేన పార్టీలో చేరడం జరిగిందన్నారు.



వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా జనసేన పార్టీలోకి ఆహ్వానించారు.
ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, పత్తిపాటి ఉమామహేశ్వరి, జాలం శ్రీనివాస రాజా,మార్కెట్ యార్డ్ చైర్మన్ పెనుమల లక్ష్మి, వాసంశెట్టి, కుమార్, అవధాని ఏడు కొండలు, నూకల విశ్వేశ్వరరావు, దారా ప్రసాద్, కూటమి నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# టిడిపి కార్యాలయంలో ఘనంగా ఆకాశపు స్వామి పుట్టినరోజు వేడుకలు


**తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 4 (మీ వార్త ప్రతినిధి)** పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం ఇంచార్జ్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టైలర్స్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామి పుట్టినరోజు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకాశపు స్వామి కేకును కట్ చేసి తొలుత ఇన్చార్జ బాబ్జికి, నా(యకులకు తినిపించారు. ఏపీ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల బాబ్జి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి నిబద్ధత కలిగిన సైనికుడిగా, సీనియర్ నాయకుడిగా స్వామి ఎనలేని సేవలు అందించారని బాబ్జి కొనియాడారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయనకు ఉన్న పరిచయాలను బట్టి నియోజకవర్గంలోని మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు అందించే విధంగా కృషి చేయాలని స్వామిని కోరారు. ఆయన ఆ భగవంతుని ఆశీర్వాదాలతో,మంచి ఆయురారోగ్యాలతో విరాజిల్లుతూ ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణాల రాంపండు, కిలపర్తి



వెంకట్రావు, గురుజు సూరిబాబు, పద్మనాభుని మురళి, ముప్పిడి రమేష్,ఇమ్మంది లక్ష్మయ్య,కాకర్ల సుభద్ర, శ్రీరాముల విజయలక్ష్మి, స్వాతి, లీల తదితరులు పాల్గొన్నారు.

# ఈఓఎస్ శాటిలైట్ సక్సెస్

**హైదరాబాద్ :** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మరో విజయాన్ని అందుకుంది. రక్షణ, విపత్తు నిర్వహణ రరంగాల్లో అత్యంత కీలకమైన ఈఓఎస్-05 (జీశాట్ 1ఏ) శాటిలైట్‌ను విజయవంతంగా ప్రయోగించింది సత్తా చాటింది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం (షార్) రెండవ ప్రయోగ వేదిక నుంచి శుక్రవారం (సెప్టెంబర్ 4) తెల్లవారుజామున 2:55 గంటలకు జీఎస్ఎల్వీ-ఎఫ్17 వాహకనౌక నింగిలోకి దూసుకెళ్ళింది. సరిగ్గా 18 నిమిషాల వ్యవధిలో అంటే 3 గంటల 13 నిమిషాలకు 2,367 కేజీల బరువున్న జీశాట్ 1ఏ ఉపగ్రహాన్ని రాకెట్ అత్యంత కచ్చితత్వంతో సబ్-జియో సింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టింది. 51.7 మీటర్ల ఎత్తు, 420.5 టన్నుల బరువు కలిగిన ఈ రాకెట్‌తో చేపట్టిన ఇస్రో శాస్త్రవేత్తలు జీఎస్ఎల్వీ సిరీస్‌లో చేసిన 19వ ప్రయోగం ఇది అని తెలిపారు. ఈఓఎస్-05 ఉపగ్రహం భూస్థిర కక్ష్యలో ఉంటూనే మొత్తం దక్షిణాసియాను ఒకే ఫ్రేమ్‌లో, ప్రతి 10 నిమిషాలకు ఒకసారి భారత ఉపఖండాన్ని మొత్తం ఫొటో తీయగల సామర్థ్యాన్ని కలిగి ఉంది. సాధారణంగా సన్ సింక్రోనస్ ఆర్బిట్, లో ఎర్త్ ఆర్బిట్‌లో ఉండే ఉపగ్రహాలు ఒక ఏరియాను ఫొటో తీసేందుకు రోజుల నుంచి వారాలపాటు టైమ్ తీసుకుంటాయి. లేటెస్ట్ శాటిలైట్ మాత్రం నిమిషాల వ్యవధిలో అద్భుతమైన ఫొటోలు తీయగలదు. ఇందులో అమర్చిన ఎంఎక్స్-వీఎన్ఆర్ పేలోడ్ ఒక పిక్సెల్‌కు 42 మీటర్ల స్పేషియల్ రిజల్యూషన్‌ను అందిస్తుంది. భూస్థిర కక్ష్యలో ఇంతటి అత్యుత్తమ రిజల్యూషన్ కలిగిన కెమెరాను కలిగిన ప్రపంచంలోనే తొలి ఉపగ్రహంగా ఈఓఎస్ 05 శాటిలైట్ నిలిచింది. ప్రస్తుతం ఉన్న ఇస్రో సామర్థ్యం కంటే దీని పిక్సెల్ డెన్సిటీ 567 రెట్లు మెరుగ్గా ఉంటుంది. ఇస్రో చేసిన ఈ తాజా ప్రయోగం దేశ భద్రత, విపత్తుల నిర్వహణలో గేమ్ ఛేంజర్‌గా మారనుందని చెప్పవచ్చు. సరిహద్దుల్లో శత్రు



దేశాల సైనిక స్థావరాలను అత్యంత సులువుగా పసిగట్టడంతో పాటు, వరదలు, తుపాన్లు, కార్చిచ్చుల వంటి విపత్తుల తీవ్రతను రియల్- టైమ్‌లో అంచనా వేయడానికి శాటిలైట్ తోడ్పడుతుంది. అలాగే పంటల ఆరోగ్యం, అటవీ ప్రాంతాలు, నీటి వనరులలో కాలుష్యం, ఖనిజ సంపద వివరాలను దీనిలోని హైపర్, మల్టీ స్పెక్ట్రల్ కెమెరాలు గుర్తించి వివరాలు అందిస్తాయని ఇస్రో శాస్త్రవేత్తలు చెబుతున్నారు. 2021 ఆగస్టులో చేసినా ప్రయోగం సక్సెస్ కాలేదు. కానీ ఇస్రో శాస్త్రవేత్తలు పట్టు విడవకుండా ప్రయత్నించి విజయం సాధించి దేశం గర్వించేలా చేశారు. గతంలో జీఎస్ఎల్వీ-ఎఫ్10 వైఫల్యం వల్ల జీశాట్-1 శాటిలైట్ కక్ష్యను చేరుకోలేకపోయింది. ఇస్రో మరింత మెరుగైన టెక్నాలజీతో ఈఓఎస్-05ను ప్రయోగించి విజయాన్ని అందుకుని సత్తా చాటింది. కాగా, ఈ ప్రయోగం చేస్తున్న సమయానికి కుండపోత వర్షం కురుస్తోంది. అయినప్పటికీ లాంచ్ వ్యూ గ్యాలరీకి 1,500 మంది వరకు వచ్చిన సందర్శకులు వానలో తడుస్తూనే ఈ అద్భుత ఘట్టాన్ని తిలకించి ఇస్రో శాస్త్రవేత్తలను ఉత్సాహపరిచారు. దేశాన్ని గర్వించేలా చేసిన ప్రయోగాన్ని వీక్షిస్తూ చప్పట్లతో ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు.

# స్వదేశీ 'కామికేజ్'కు మరో బలం

**మ్యూనిషన్స్ ఇండియా?డ్రోగో ఏరోస్పేస్ మధ్య కీలక ఒప్పందం**

**లోయిటరింగ్ మ్యూనిషన్, యూఏవీ వ్యవస్థల అభివృద్ధికి ఎంవోయూవార్‌హెడ్ సాంకేతికతలో ఎంఐఎల్ నైపుణ్యం..**

**యూఏవీ రూపకల్పనలో డ్రోగో ఏరోస్పేస్ సామర్థ్యం**

**హైదరాబాద్ :** భారత రక్షణ రంగంలో స్వదేశీ సాంకేతికతకు మరింత ఊతమిచ్చే కీలక పరిణామం చోటుచేసుకుంది. రక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని డిఫెన్స్ పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్ (డీపీఎస్‌యూ) అయిన ×మ్యూనిషన్స్ ఇండియా లిమిటెడ్ (ఎంఐఎల్)×తో డ్రోగో ఏరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. దేశీయంగా అభివృద్ధి చేసే మానవరహిత వైమానిక వాహనాలు (యూఏవీలు), లోయిటరింగ్ మ్యూనిషన్ వ్యవస్థల రూపకల్పన, అభివృద్ధి, సమీకరణపై రెండు సంస్థలు ఇక నుంచి కలిసి పనిచేయనున్నాయి. ఈ ఒప్పందంపై డ్రోగో ఏరోస్పేస్ నుంచి డ్రోగో ఏరోస్పేస్ వ్యవస్థాపకుడు, సీఈఓ యశ్వంత్ బొంతు ,ఎం ఐ ఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కుమార్ వైభవ్ గౌర్ పూణే లో శుక్రవారం సంతకాలు చేశారు. రెండు సంస్థల నైపుణ్యాలు ఒక్కటిగా..ఈ భాగస్వామ్యంలో డ్రోగో ఏరోస్పేస్ యూఏవీ ప్లాట్‌ఫామ్ రూపకల్పన, అభివృద్ధి, తయారీతో పాటు సంబంధిత ఖాళీ పేలోడ్ హార్డ్‌వేర్ అభివృద్ధిపై ప్రధానంగా దృష్టి సారించనుంది. మరోవైపు ఎంఐఎల్ తనకు ఉన్న రక్షణ మందుగుండు సామగ్రి, వార్‌హెడ్ సాంకేతికతలోని నైపుణ్యాన్ని అందించనుంది.ఎంఐఎల్ భారత ప్రభుత్వ యాజమాన్యంలోని రక్షణ రంగ తయారీ సంస్థ. దీని ప్రధాన కార్యాలయం పూణేలో ఉంది. 2021 లో ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ బోర్డ్‌ను ఏడు వేర్వేరు ప్రభుత్వ రంగ సంస్థలుగా పునర్నిర్మించినపుడు దీన్ని స్థాపించారు. భారత సాయుధ దళాలు, విదేశీ మిలిటరీలు, దేశీయ పౌర అవసరాల కోసం ఇక్కడ మందుగుండు సామగ్రి, పేలుడు పదార్థాలు, రాకెట్లు, బాంబులను తయారు చేస్తారు. మ్యూనిషన్స్ డిజైన్, పేలుడు పదార్థ వ్యవస్థలు, పేలోడ్ ఫిల్లింగ్, ఫ్యూజింగ్, మాడ్యులర్ మ్యూనిషన్ అభివృద్ధి వంటి విభాగాల్లో ఎంఐఎల్ తన సాంకేతిక సామర్థ్యాన్ని ఒప్పందంలో భాగంగా వినియోగించనుంది.

## ప్రజలే తగిన గుణపాఠం చెపుతారు

**కరీంనగర్‌లో బీఆర్ఎస్ 'వంటా వార్పు' నిరసన..**

**మాజీ మంత్రి గంగుల కమలాకర్ ధ్వజం**




**కరీంనగర్ :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట శుక్రవారం 'వంటా వార్పు' నిరసన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు, గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ మహిళలకు రూ.2,500 ఆర్థిక సాయం, కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం, విద్యార్థినులకు ఉచిత స్కూటీలు వంటి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. మహిళలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే వరకు మహిళల పక్షాన పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని, ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ పోరాటాలను మరింత ఉధృతం చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 1000 రోజుల కాంగ్రెస్ దగా పాలనపై బీఆర్ఎస్ సమరభేరి

**గోదావరిఖని :** కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ధ్వజమెత్తారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మహిళలను మోసం చేస్తోందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి విమర్శించారు. సెప్టెంబర్ 4న గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో వంట?వార్పు, మార్కండేయ కాలనీలోని లక్ష్మి ఫంక్షన్ హాల్‌లో సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల హామీలను గుర్తుచేస్తూ మహిళలకు ప్రతి నెలా ?2,500 ఆర్థిక సాయం, మహాలక్ష్మి పథకం కింద ?2,500, కళ్యాణలక్ష్మి పథకంతో తులం బంగారం, యువతులకు స్కూటీలు వంటి హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. అలాగే మహిళల సంక్షేమం కోసం కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని మండిపడ్డారు.?కల్యాణ లక్ష్మి / షాదీ ముబారక్ ? పేద కుటుంబాల ఆడపిల్లల వివాహానికి ఆర్థిక సహాయం అందించి, తల్లిదండ్రులపై వివాహ భారం తగ్గించేందుకు తోడ్పడింది. ఆసరా పింఛన్లు వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు తదితరులకు నెలవారీ ఆర్థిక భరోసా కల్పించింది. కేసీఆర్ కిట్ గర్భిణులు, ప్రసవించిన తల్లులు, నవజాత శిశువుల కోసం నగదు ప్రోత్సాహంతో పాటు అవసరమైన వస్తువులు అందించే కార్యక్రమంగా అమలైంది. అమ్మ ఒడి గర్భిణులకు ప్రభుత్వ ఆరోగ్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం, సురక్షిత ప్రసవాలను ప్రోత్సహించడం లక్ష్యంగా పనిచేసింది. వీణ/మహిళా స్వయం సహాయక సంఘాలకు మద్దతు మహిళలు సంఘాలుగా ఏర్పడి పొదుపు, రుణాలు, చిన్నతరహా ఉపాధి కార్యకలాపాల ద్వారా ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం సహకరించింది. షీ టీమ్స్ మహిళలు, యువతుల భద్రత కోసం ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి వేధింపులపై చర్యలకు ప్రాధాన్యం ఇచ్చారు.గురుకులాలు, విద్యా సదుపాయాలు బాలికలు, పేద విద్యార్థినులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించేందుకు గురుకుల విద్యా వ్యవస్థను విస్తరించారు. మహిళలను కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారుగా కాకుండా, కుటుంబానికి ఆర్థిక బలంగా, సమాజంలో గౌరవంగా నిలబెట్టే దిశగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ సంక్షేమ పథకాలను అమలు చేశారని హరీష్ రెడ్డి తెలిపారు. మహిళలకు ఇచ్చిన హామీలను ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సమరభేరి నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మూల విజయ రెడ్డి,తస్నీమ్ భాను, అనుముల కళావతి, పర్ష స్వాతి, బోడకుంట వెంకటలక్ష్మి, శాంతిలక్ష్మి, కృష్ణవేణి, రంగు దుర్గాప్రసాద్, కంకల దేవేందర్, బక్కి కిషన్, యువరాజ్ నేత, సార్ల ఉదయ్, ఎర్రవెల్లి శ్రీనివాసరావు, నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిలో విషాదం



**విజయవాడ :** ఇంద్రకీలాద్రిపై విషాదం చోటుచేసుకుంది. కనకదుర్గమ్మ దర్శనానికి వచ్చిన ఒక మహిళా భక్తురాలు తీవ్ర అస్వస్థతకు గురై మార్గంమధ్యలో మృతి చెందారు. కృష్ణా జిల్లా పెనమలూరు మండలం తాడిగడప గ్రామానికి చెందిన కె. పద్మ అనే 61 ఏళ్ల వృద్ధురాలు తన భర్త నాంచారయ్యతో కలిసి దుర్గమ్మ దర్శనం కోసం కొండపైకి వచ్చారు. ఆలయంలో దర్శనం పూర్తయిన అనంతరం, అన్నప్రసాదం స్వీకరించడం కోసం మహామండపం రెండో అంతస్తుకు వెళ్లేందుకు వారు లిఫ్ట్ వద్దకు చేరుకున్నారు.తమను రెండో అంతస్తులో దింపాలని కోరినప్పటికీ, లిఫ్ట్ సిబ్బంది వారిని గ్రౌండ్ ఫ్లోర్‌లోనే దింపి.. మెట్ల మార్గంలో పైకి వెళ్లాలని సూచించారు. దీంతో మెట్లు ఎక్కుతున్న క్రమంలో పద్మ తీవ్ర అస్వస్థతకు గురై ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. గమనించిన ఆలయ సిబ్బంది వెంటనే ఆమెను గ్రౌండ్ ఫ్లోర్‌కు తీసుకువచ్చి, దేవస్థానం అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించే యత్నం చేశారు. అయితే మార్గమధ్యలోనే ఆమె మృతిచెందడంతో దుర్గమ్మ సన్నిధిలో విషాదం నెలకొంది. ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ కనకదుర్గమ్మ ఆలయానికి భక్తులు శుక్రవారం ఉదయం భారీగా తరలివచ్చారు. శ్రావణ మాసంలో చివరి శుక్రవారం కావడంతో దుర్గమ్మను దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుంచే భక్తులు భారీగా తరలివచ్చి క్యూలైన్లలో బారులు తీరారు. ప్రత్యేక పూజలు, దర్శనాల కోసం వచ్చిన భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. దర్శనం కోసం ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దుర్గగుడి అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తుల సౌకర్యార్థం నిరంతరాయంగా మంచి నీళ్లు, ఇతర ప్రాథమిక సదుపాయాలను భక్తులకు కల్పించారు.



## సంక్రాంతి రేసులో 'కాకా'.. హైదరాబాద్‌లో భారీ షెడ్యూల్!


లటాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద మరోసారి రికార్డులను తిరగరాసేందుకు మెగాస్టార్ చిరంజీవి, మాస్ డైరెక్టర్ బాబీ (కె.ఎస్. రవీంద్ర) మరో అడుగు ముందుకు వేస్తున్నారు. వీరిద్దరి కలయికలో ఇప్పటికే వచ్చిన బ్లాక్‌బస్టర్ చిత్రం 'వాల్తేరు వీరయ్య' సంచలన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ క్రేజీ కాంబోలో తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'కాకా' సినిమాకు సంబంధించిన కీలకమైన షూటింగ్ అప్‌డేట్‌ను చిత్రబృందం వెల్లడించింది. ఈ భారీ ప్రాజెక్ట్‌కి సంబంధించిన తదుపరి కీలక షెడ్యూల్ సెప్టెంబర్ 7వ తేదీ నుంచి హైదరాబాద్ వేదికగా ప్రారంభం కానుంది. ఈ తాజా షెడ్యూల్‌లో సినిమాలోని కొన్ని ముఖ్యమైన సన్నివేశాలతో పాటు హై-వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌లను తెరకెక్కించడానికి దర్శకుడు బాబీ ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మాత వెంకట్ నారాయణ అత్యంత భారీ బడ్జెట్‌తో, ఎక్కడా రాజీ పడకుండా నిర్మిస్తున్నారు. నిర్మాణానంతర కార్యక్రమాలు మరియు షూటింగ్‌ను శరవేగంగా పూర్తి చేస్తున్న మేకర్స్, ఈ సినిమాను 2027 సంక్రాంతి కానుకగా జనవరి 13న ప్రపంచవ్యాప్తంగా ఘనంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి కొత్త లుక్‌లో కనిపించబోతున్న ఈ చిత్రంలో ఆయనతో పాటు నటి అనస్వర రాజన్, నివేతా పేతురాజ్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## సూర్య 50వ సినిమా అదేనా..

### 'రోలెక్స్'పై హీరో క్లారిటీ, లోకేష్ కనగరాజ్ చేతికి కీలక బాధ్యత!

తమిళ స్టార్ హీరో సూర్య ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ జోష్‌లో ఉన్నారు. కథల ఎంపికలో వైవిధ్యం చూపిస్తూ, కమర్షియల్ సినిమాలతో పాటు కంటెంట్ ఓరియెంటెడ్ మూవీస్‌తోనూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఆయన.. ప్రస్తుతం భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ఇటీవల 'కరుప్పు', 'విశ్వనాథ్ అండ్ సన్స్' వంటి సినిమాలతో సక్సెస్ అందుకున్న సూర్య.. తన నెక్స్ట్ సినిమాల విషయంలో మరింత జాగ్రత్తగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే వీటన్నింటికంటే ఇప్పుడు సినీ అభిమానుల దృష్టి సూర్య కెరీర్‌లో ఎంతో ప్రత్యేకమైన 50వ సినిమాపైనే ఉంది. ముఖ్యంగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో 'విక్రమ్' సినిమాలో పరిచయం చేసిన పవర్‌ఫుల్ క్యారెక్టర్ రోలెక్స్‌ను హీరోగా పెట్టి ఓ పూర్తి స్థాయి సినిమా తెరకెక్కనుందనే ప్రచారం ఎప్పటి నుంచో కొనసాగుతోంది. తాజాగా ఈ ప్రాజెక్ట్‌పై సూర్య స్వయంగా చేసిన వ్యాఖ్యలు ఆసక్తిని మరింత పెంచుతున్నాయి. కమల్ హాసన్ హీరోగా లోకేష్ కనగరాజ్ తెరకెక్కించిన 'విక్రమ్' సినిమాలో సూర్య కొద్దిసేపు మాత్రమే కనిపించారు. అయితే చివర్లో డ్రగ్ లార్డ్ రోలెక్స్‌గా ఆయన ఇచ్చిన ఎంట్రీ మాత్రం సినిమాకే హైలైట్‌గా నిలిచింది. భయంకరమైన లుక్, ఇంటెన్స్ బాడీ లాంగ్వేజ్, క్రూరమైన నటనతో సూర్య పోషించిన రోలెక్స్ క్యారెక్టర్ ప్రేక్షకులపై బలమైన ముద్ర వేసింది. సినిమా పూర్తయిన తర్వాత కూడా రోలెక్స్ పాత్రపై చర్చ కొనసాగింది. ఈ పాత్రను ఆధారంగా చేసుకుని పూర్తి స్థాయి సినిమా రావాలని అప్పటి నుంచే అభిమానులు కోరుతున్నారు. లోకేష్ కనగరాజ్ క్రియేట్ చేసిన లోకేష్ సినిమాటిక్ యూనివర్స్‌లో రోలెక్స్ పాత్రకు ఉన్న ప్రాధాన్యత కూడా ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలను మరింత పెంచింది. తాజాగా సూర్య ఈ ప్రాజెక్ట్ గురించి మాట్లాడుతూ.. లోకేష్ కనగరాజ్ ప్రస్తుతం 'రోలెక్స్' కథకు సంబంధించిన పూర్తి స్క్రిప్ట్‌ను సిద్ధం చేసే పనిలో ఉన్నారని వెల్లడించినట్లు సమాచారం. దీంతో ఇంతకాలం కేవలం ప్రచారంగా వినిపించిన 'రోలెక్స్' ప్రాజెక్ట్‌పై ఇప్పుడు మరోసారి భారీ చర్చ మొదలైంది. లోకేష్ పూర్తి స్థాయి స్క్రిప్ట్ సిద్ధం చేసి సూర్యకు వినిపించిన తర్వాతే ఈ సినిమా ఎప్పుడు పట్టాలెక్కుతుందనే విషయంలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. సూర్య కెరీర్‌లో 50వ సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌ను అభిమానులు ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నారు. అందులోనూ 'విక్రమ్'లో రోలెక్స్‌గా సూర్యకు వచ్చిన క్రేజ్‌ను దృష్టిలో పెట్టుకుంటే.. అదే పాత్రతో పూర్తి సినిమా వస్తే అంచనాలు ఏ స్థాయిలో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే సూర్య 50వ సినిమా 'రోలెక్స్'గానే ఉంటుందని ఇప్పటివరకు అధికారికంగా ప్రకటించలేదు. సూర్య స్వయంగా చెప్పిన వివరాల ప్రకారం లోకేష్ ఈ కథను సిద్ధం చేస్తున్నారన్న విషయం మాత్రం ప్రాజెక్ట్‌పై ఆసక్తిని మరింత పెంచుతోంది.





## కృష్ణాష్టమి కానుకగా 'కృష్ణంభజే' ఫస్ట్ లుక్ విడుదల.. మార్కండేయుడిగా నటుడు బ్రహ్మాజీ!

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో భక్తి, ఆధ్యాత్మిక భావాలతో తెరకెక్కుతున్న వైవిధ్యభరితమైన చిత్రం 'కృష్ణంభజే'. జయశ్రీ మీడియా సమర్పణలో కలాల్ శ్రీనివాస్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమాకు నాగరాజ్ కొట్టే దర్శకత్వం వహిస్తున్నారు. పౌరాణిక మరియు భక్తిరస అంశాల సమాహారంగా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రానికి సంబంధించి తాజాగా విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ సినీ వర్గాల్లో, ప్రేక్షకులలో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది. శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రముఖ సీనియర్ నటుడు బ్రహ్మాజీ ఈ సినిమా తొలి లుక్‌ను సోషల్ మీడియా వేదికగా అధికారికంగా విడుదల చేశారు. ఈ చిత్రంలో నటుడు బ్రహ్మాజీ అత్యంత ప్రాధాన్యత కలిగిన మార్కండేయ పాత్రలో కనిపించనున్నారు. విడుదలైన పోస్టర్‌లో ఆయన అచ్చమైన సంప్రదాయ ఆధ్యాత్మిక రూపంలో దర్శనమివ్వడం విశేషం. ఒంటిపై కాషాయ వస్త్రాలు, మెడలో రుద్రాక్ష మాలలు, నుదుటిపై విభూతి రేఖలు ధరించి, చేతిలో ఆయుధంతో ఆయన కనిపించిన తీరు భక్తికి, తపస్సుకు ప్రతీకలా నిలుస్తోంది. ఎప్పుడూ విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకులను అలరించే బ్రహ్మాజీ, ఈ పౌరాణిక భక్తిరస చిత్రంలో పూర్తిగా భిన్నమైన గెటప్‌లో కనిపిస్తుండటంతో ఈ లుక్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రంలో కథాబలంతో పాటు ఆకట్టుకునే ప్రత్యేక సన్నివేశాలకు పెద్దపీట వేసినట్లు చిత్ర యూనిట్ వెల్లడించింది. దర్శకుడు నాగరాజ్ కొట్టే అందించిన బలమైన కథ, కథనాలతో పాటు మాటల రచయితగా వ్యవహరిస్తున్న రచ్చ రవి సంభాషణలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఈ సినిమాలో ప్రదీష్ హీరోగా నటిస్తుండగా, వంగమయి పటేల్ కథానాయికగా అలరించనున్నారు. వీరితో పాటు మురళీ గౌడ్, రచ్చ రవి, అభయ్ బెతిగంటి, గౌతమ్ రాజు, దయానంద్ రెడ్డి, యాదమ్మ రాజు వంటి ప్రముఖ తారాగణం కీలక పాత్రలు పోషిస్తున్నారు. సాంకేతిక నిపుణుల విషయానికి వస్తే, ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ బాధ్యతలను రాము సి.ఎం మరియు సూర్య మీసాల సంయుక్తంగా నిర్వహిస్తున్నారు. మంథెన త్రినాథ్, సత్య సొమేష్ అందిస్తున్న సంగీతం సినిమాలోని సన్నివేశాలకు ప్రాణం పోయనుందని సమాచారం. ఎడిటర్‌గా జి. రాకేష్ గౌడ్, కొరియోగ్రాఫర్లుగా ఏ.ఆర్. బాబు మరియు బాలకృష్ణ, ఫైట్ మాస్టర్‌గా రవితేజ పని చేస్తున్నారు. శ్రీరాం గుప్త సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి పబ్లిసిటీ డిజైనర్‌గా వివరెడ్డి, పీఆర్‌ఓగా అశోక్ దయ్యాల వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ తుది దశకు చేరుకున్న నేపథ్యంలో, త్వరలోనే టీజర్‌తో పాటు ఇతర ప్రచార చిత్రాలను విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

## హీరోయిన్ల వివాదంపై తాప్సీ షాకింగ్ కామెంట్స్..

### ప్రేక్షకులనే నిందిస్తూ మేకర్స్ తప్పించుకుంటున్నారా?

సినిమాల్లో హీరోయిన్లను చూపించే విధానం మరోసారి తీవ్ర చర్చకు దారితీసింది. ముఖ్యంగా భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన రామ్ చరణ్ 'పెద్ది' , కన్నడ స్టార్ హీరో యష్ నటించిన 'టాక్సిక్: ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్' చిత్రాల్లో మహిళా పాత్రలను ప్రెజెంట్ చేసిన తీరుపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. హీరోయిన్ల పాత్రలు, వారి లుక్, దుస్తులు, కెమెరా యాంగిల్స్ విషయంలో గ్లామర్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారనే అభిప్రాయాలు నెటిజన్ల నుంచి వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో తాజాగా హీరోయిన్ తాప్సీ పన్ను చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. తన తాజా చిత్రం 'గాంధారి' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన తాప్సీ.. సినిమా పరిశ్రమలో 'డిమాండ్ అండ్ సప్లై' విధానం, సోషల్ మీడియా విమర్శలు, ప్రేక్షకుల అభిరుచులపై కీలక వ్యాఖ్యలు చేసింది. సినిమాల్లో హీరోయిన్లను గ్లామర్‌గా చూపించడంపై సోషల్ మీడియాలో వచ్చే విమర్శల గురించి తాప్సీని ప్రశ్నించగా.. డిజిటల్ ప్రపంచానికి, గ్రౌండ్ లెవల్‌లో ఉన్న ప్రేక్షకుల అభిప్రాయాలకు చాలా తేడా ఉంటుందని ఆమె చెప్పింది. ముఖ్యంగా మాస్ సినిమాల విషయంలో సోషల్ మీడియాలో వచ్చే విమర్శలు సినిమాలపై పెద్దగా ప్రభావం చూపకపోవచ్చని తాప్సీ అభిప్రాయపడింది. నెట్‌లో ఎంత చర్చ జరిగినా.. అదే గ్లామర్ ఫొటోలను జూమ్ చేసి, వివిధ యాంగిల్స్‌లో వీడియోలు తయారు చేసి వైరల్ చేసే వాళ్లు కూడా సోషల్ మీడియాలోనే ఉన్నారని ఆమె పేర్కొంది. అంటే ఒకవైపు అదే కంటెంట్‌ను విమర్శిస్తూ.. మరోవైపు దానికి సంబంధించిన వీడియోలు, ఫొటోలను వైరల్ చేయడం కూడా జరుగుతోందని తాప్సీ చెప్పుకొచ్చింది. దీనిని బట్టి అలాంటి కంటెంట్‌కు సోషల్ మీడియాలో కొంత మేర ఆదరణ ఉందనే విషయాన్ని పూర్తిగా కొట్టిపారేయలేమని ఆమె అభిప్రాయపడింది. సినిమా పరిశ్రమలో ఇలాంటి పరిస్థితులు ఎందుకు వస్తున్నాయన్న దానిపై తాప్సీ తన అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడించింది. ఇండస్ట్రీలో కూడా డిమాండ్ అండ్ సప్లై సూత్రమే పనిచేస్తుందని ఆమె చెప్పింది. ప్రేక్షకులు ఇలాంటి కంటెంట్‌ను కోరుకుంటున్నారని, దాని ద్వారా సినిమాలకు డబ్బులు వస్తాయని నిర్మాతలు, దర్శకులు భావించినప్పుడు అదే తరహా సినిమాలు, సన్నివేశాలు తెరకెక్కుతాయని తాప్సీ పేర్కొంది. అలా క్రమంగా సినిమా కథ, కళ, నటన వంటి అంశాలు వెనక్కి వెళ్లే పరిస్థితి ఏర్పడుతుందని ఆమె అభిప్రాయపడింది. కరోనా మహమ్మారికి ముందు సినీ పరిశ్రమ మంచి మార్పు దిశగా పయనించిందని తాప్సీ చెప్పింది. అయితే ప్రస్తుతం మళ్లీ కొన్ని పాత పద్ధతులు తిరిగి వస్తున్నాయని ఆమె అభిప్రాయపడింది. సినిమా ఆశించిన స్థాయిలో లేకపోతే దానికి ప్రేక్షకుల అభిరుచులను కారణంగా చూపుతూ మేకర్స్ తప్పించుకునే పరిస్థితి ఉందని తాప్సీ వ్యాఖ్యానించింది. నటీనటులు పరిశ్రమలో మార్పు కోసం ఎంత ప్రయత్నించినా.. ప్రేక్షకుల నుంచి మద్దతు లేకపోతే ఆ పోరాటంలో విజయం సాధించడం కష్టమని ఆమె చెప్పుకొచ్చింది.



Edited Printed Published & Owned by U. SHEKHAR. And Printed at Mani Raghava Printers, #A-20, Vambay Colony, Hyderabad, Rajendranagar, Rangareddy, Telangana.
Published at Manikanta Publications, H.No. 3-67/3/66, Netaji Nagar, Nallagandla, Serilingampally, Rangareddy (Dist), Telangana, EDITOR U.SHEKHAR, RNI. NO. TEL/2018/77112